# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శుక్రవారం 06, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



2వ పేజీలో...

## నాటి జిల్లా ఫలితాలే రాష్ట్ర చరిత్రను మార్చేశాయి

**ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తాం**

**సత్తుపల్లిలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు**

**సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల రోడ్ షోలో మంత్రి పొంగులేటి**

సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



# కేసీఆరే.. మా బలం

**డబ్బు,అధికారం మా విజయాన్ని ఆపలేవు**

**కేసులు, వేధింపులు, బెదిరింపులు బిఆర్ఎస్‌కి కొత్త ఏమి కాదు**

## రేవంత్ వైఫల్యాలే మా ఆయుధాలు......!!

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :** బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలముతో, సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను వంచిస్తున్న తీరు ను ఆయుదంగా మలుచుకొని మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలు తమకు అనుకూలంగా స్పందిస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెడుతున్నారని అవేమి తమకు కొత్త కాదని బెదిరింపులు, వేధింపులు, కేసులు బిఆర్ ఎస్ విజయాన్ని ఆపలేవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికలలో 40 శాతం స్థానాలను గెలుచుకున్నామని ఆ స్ఫూర్తితో ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా విజయ బావుటా ఎగుర వేస్తామని అజయ్ కుమార్ అన్నారు. గురువారం వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనను ప్రభాతవార్త ప్రతినిధి కలవగా పలు అంశాలపై ఆయన మాట్లాడారు.

**కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనిస్తున్నారు**

**అన్ని మున్సిపాలిటీలలో గత వైభవాన్ని చాటుతాం**

**ప్రభాతవార్త ప్రతినిధితో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందా ?

**పువ్వాడ :** రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని వేధిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే.. బంతిని గోడకు ఎంత బలంగా కొడితే అంతకుమించిన వేగంతో తిరిగి వస్తుందని మాదిరిగానే బిఆర్ఎస్ అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్

2వ పేజీలో...

**ప్రధాన సర్వే నెంబర్లలో అత్యవసర సర్వే**

**ప్రదేశంపై ఉన్నవారికే సర్వహక్కులు**

**గాదెరాజు ఎస్టేట్‌లో పేదలకు బహుళ అంతస్థు భవనాలు**

**గ్రామ కంఠం ఇళ్ళకు రికార్డ్‌రైట్స్**

**అంతర్జాతీయ విద్యాలయానికి దగ్గరపడ్డ ముహూర్తం**

**అశ్వారావుపేట మున్సిపాలిటీని అగ్రభాగాన నిలబెడతాం**

**ఎన్నికల ప్రచార సభలో రెవెన్యూ మంత్రి పొంగులేటి**


2వ పేజీలో...

పేట ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

## ప్రభుత్వ భూముల్లోని రైతులకు పట్టాలు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో భాగమైన లేదా ఆనుకుని ఉన్న కొన్ని ప్రభుత్వ సర్వే నెంబర్ల భూముల్లో అనుభవంలో ఉన్న రైతుల జాబితాని సర్వే (ఎంజాయ్‌మెంట్ సర్వే) ద్వారా సిద్ధంచేసి., వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి., పట్టణ పౌరుల హర్షధ్వనాల మధ్యన గురువారం ఇక్కడ ప్రకటించారు. కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ చేపట్టిన సందర్భంగా


2వ పేజీలో...

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి**

**ఈ నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మతు పూర్తి చేయాలి**

**మార్చి 15 నాటికి ఎస్.టి.పి. నిర్మాణం పూర్తి**

**ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు**

**ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, పెండింగ్ పనులపై సమీక్షించిన కలెక్టర్**

ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసు పత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

# కేసీఆరే మా బలం

## మొదటి పేజీ తరువాయి..

పై చేసిన ఆరోపణలు ఏ ఒక్కటి ఇంతవరకు నిరూపణ చేయలేకపోయారు. కాలేశ్వరం పై చేసిన ఆరోపణ అబద్ధం కాగా ఫోన్ టాపింగ్ టీవీ సీరియల్ మాదిరిగా ఉందనేది ప్రజలందరికీ తెలిసిందే. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ చేసే లక్ష్యంతోనే రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. కెసిఆర్, కేటీఆర్ లను తిట్టడం తప్ప ప్రజలకు ఏమి చేశాం అనేది చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందింది. సాగునీటి రంగంలో కానీ అభివృద్ధి పనుల్లో కానీ సంక్షేమ పథకాలను అందించడంలో కానీ కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమన్నందుకు బి ఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ వేధించడం తప్ప కాంగ్రెస్ మంత్రులు గాని ఆ పార్టీ నాయకులు గానీ ప్రజలకు చేసింది ఏమిటి అంటే గుండు సున్నా తప్ప మరేమీ కాదు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు ఆ విషయం తెలుసుకోకుండా ప్రస్తుత అధికారంలో ఉన్నాము కదా ఏమి చేసినా అడిగే వారు లేరు అని అనుకుంటే పొరపాటే రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే.

**ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలలో మీ పార్టీ ప్రచార తీరు ఎలా ఉంది?

**పువ్వాడ అజయ్ :** సర్పంచ్ ఎన్నికల్లో సాధించిన విజయం స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో పనిచేస్తున్నాం. కేసీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు ఇన్చార్జీలను నియమించుకొని ఎన్నికల కథన రంగంలోకి దిగాం.. ఉమ్మడి జిల్లా నాయకత్వం ఐక్యంగా అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకునే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఆయా మున్సిపాలిటీలలో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కార్యకర్తలు చూసిన మేరకు ఇతర పార్టీలతో సర్దుబాటు చేసుకొని పోటీలో నిలిచాము. ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. కచ్చితంగా గత వైభవాన్ని మున్సిపాలిటీలలో నిలబెట్టుకుంటాం. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను గెలుచుకున్నాం. ఇప్పుడు కూడా అదే విధంగా పార్టీని అగ్రభాగంగా నిలబెట్టేందుకు ఉమ్మడి జిల్లా నాయకత్వం పనిచేస్తుంది.

**ప్రభాతవార్త :** ఏ ఏ పార్టీలతో మున్సిపల్ ఎన్నికలలో కలిసి పోటీ చేస్తున్నారు?

**పువ్వాడ:** అధికార పార్టీకి వ్యతిరేకంగా కలిసి వచ్చే పార్టీలతో సర్దుబాటు చేసుకుని ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎంతో కలిసి పోటీ చేయగా ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎంతో పాటు కొన్నిచోట్ల సిపిఐ మరికొన్ని చోట్ల తెలుగుదేశం ఇతర పార్టీలతో కూడా కొన్ని వార్డులలో సర్దుబాటు చేసుకుని అధికార పార్టీని ఓడించడమే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచాం. ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలో సిపిఎంతో సీట్ల సర్దుబాటు చేసుకోగా మరికొన్నిచోట్ల తెలుగుదేశం ఇతర పార్టీలతో కూడా సర్దుబాటు చేసుకున్నాం.

**ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రచార అస్త్రాలు ఏమిటి?

**పువ్వాడ:** కాంగ్రెస్ పార్టీ 24 నెలల్లో ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని మంత్రులను నిలదీస్తున్నాం. ఇచ్చిన హామీలలో ఎన్నింటిని నెరవేర్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మాయమాటలతో కాలం వెలదీస్తున్నారు తప్ప ప్రజలకు ఏ విధమైన లబ్ధి చేకూరలేదు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చిన నాయకులు అవి ఎందుకు అమలు చేయడంలో ప్రజలు ప్రశ్నించాలి. రైతులకు రైతుబంధు ఇవ్వలేదు రుణమాఫీ ఊసే లేదు పింఛన్ల పెంపు మర్చిపోయారు రైతులకు గిట్టుబాటు ధర లేవు మహిళలకు ఇస్తానన్న స్కూటీలు లేవు ఇలా చెప్పుకుంటూ పోతే 464 గారంటీలు ఎక్కడా అమలు కాలేదు . ఇదే విషయాన్ని గ్యారెంటీ కార్డు బాకీ కార్డు పేరుతో ఇంటింటికి తీసుకు వెళుతున్నాం.

**ప్రభాతవార్త:** మీ పార్టీలో వర్గాలు ఉన్నాయనే ప్రచారం ఉంది కదా దానికి మీ సమాధానం ఏమిటి?

**పువ్వాడ :** అలాంటిది ఏమీ లేదు బి ఆర్ఎస్ పార్టీ నాయకత్వం మొత్తం ఐక్యంగా ఉంది. ఎవరి వర్గము అంటూ ఏమీ లేదు. మొత్తం కేసీఆర్ వర్గమే. కేసీఆర్ ఏది ఆదేశిస్తే ఆ పని చేయడమే జిల్లాలో ఉన్న నాయకుల పని అంతేతప్ప మా మధ్య ఎలాంటి భిన్నాభిప్రాయాలు, భేదాభిప్రాయాలు ఏమీ లేవు. పార్టీ ని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కేసీఆర్ ని మూడోసారి సీఎం చేయడమే మా ముందున్న లక్ష్యం..

**ప్రభాతవార్త:** ఎన్ని మున్సిపాలిటీలలో గెలవబోతున్నారు?

**పువ్వాడ :** ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, వైరా, సత్తుపల్లి, కల్లూరు, మధిర మున్సిపాలిటీలతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలు కొత్తగూడెం కార్పొరేషన్ లలో బిఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నాం. వీటిలో నాలుగు చోట్ల తాము గెలుచుకుంటామని అనుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు ఒత్తిడి కారణంగా కొన్నిచోట్ల ఇబ్బందికర పరిస్థితిలో కార్యకర్తలు వున్నారు. అయినప్పటికి వాటిని దీటుగా ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నాం.

**ప్రభాతవార్త:** ప్రజలలో ఏ విధమైన మార్పును గమనిస్తున్నారు?

**పువ్వాడ :** ప్రజలు కేసీఆర్ 15 ఏళ్ల పాలనను రేవంత్ రెడ్డి ప్రస్తుత పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గమనిస్తున్నారు. మా ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏ విధంగా ఉన్నాయో రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం ఏ విధంగా ఉందో ప్రజలకు క్షుణ్ణంగా పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం. ఉచిత హామీలు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి రావడమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు. ఖమ్మం నగరంలో తన హయాంలో ఏ విధంగా అభివృద్ధి చేశాను అది ప్రస్తుతం ప్రజల కండ్ల ముందే ఉన్నది. ఈ ప్రభుత్వం వచ్చాక ఖమ్మంలో తట్టెడు మట్టి కూడా తీయని పరిస్థితి ఉంది. మరి ఎవరి హయాంలో అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచిస్తున్నారు.

# ప్రభుత్వ భూముల్లోని రైతులకు పట్టాలు

## మొదటి పేజీ తరువాయి..

ఆయన పలు ప్రధాన కూడళ్లలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.,సర్వే నెంబర్లు 911, 1228,108,104 ల్లో దశాబ్దాల కాలంగా పేద మధ్యతరగతి రైతులు ఎలాంటి రికార్డు హక్కులూ లేకుండా అవస్థలు పడుతున్నారని, వీరికి కనీసం పంటరుణాలు లేదా సర్కార్ వైపు నుంచి అందాల్సిన రైతుభరోసా ఇత్యాది లబ్ధికూడా అందుకోలేకుండా ఉన్న బాధాకర అంశం తన దృష్టికి వచ్చిందన్నారు. అందువల్ల పైన పేర్కొన్న సర్వే నెంబర్లను త్వరలోనే సమగ్ర సర్వే చేయించి పొజిషన్లో ఉన్నవారిని కనుగొని వారికి సర్వహక్కులు అందిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా 911 లో దాదాపు 200 పేద దళిత దళితేతర రైతు కుటుంబాల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నదని, అటవీ రెవెన్యూ శాఖల మధ్యన నలిగిపోతున్నారని, ఈ సమస్యని అతి త్వరలోనే పరిష్కరిస్తామని, తానే రెవెన్యూ మంత్రిని కాబట్టి ఎవరికీ ఎలాంటి సందేహాలూ అవసరం లేదన్నారు. దీనితోపాటు పట్టణంలో గ్రామకంఠం భూముల్లో రికార్డు హక్కులు లేకుండా నివసించే వారి సౌకర్యార్థం కూడా ఎలా వీలుంటే అలా హక్కులు కల్పించేందుకు చర్చిస్తామని చెప్పారు.

### గాదెరాజు ఎస్టేట్‌లో బహుళ అంతస్థు భవనాలు

పట్టణానికి అతి సమీపంలో ఉన్న గాదెరాజు ఎస్టేట్స్‌గా పేరుబడ్డ సర్కారీ భూమిలో 4వేల కుటుంబాలకు సరిపోయేలా బహుళ అంతస్థు భవనాల నిర్మాణానికి శుభసంకల్పం మొలకెత్తిందని రెవెన్యూ మంత్రి ప్రకటించారు. దశాబ్దాల కాలంగా నిరుపేదల వంశవృక్షం నాలుగైదు రెట్లు అభివృద్ధి చెందినా.,వారికి నివాస యోగ్యం లేకుండా పోయిందని, తెలంగాణా ఏర్పడ్డాక 2014 తర్వాత ఏ ఒక్క పేదకూ సరయిన గృహ సదుపాయం ప్రభుత్వ పరంగా అందలేదని, డబుల్‌బెడ్ రూమ్స్ పేరుతో సాగించిన ప్రహసనం సామాన్యుడి ఇంటి అవసరం తీర్చలేదన్నారు. ఏదేని ఊరిలో 100మందికి అవసరమై ఉంటే కేవలం అందులో 20మందికి మాత్రమే అవకాశం కల్పించడం, అందునా లాటరీ పద్ధతి ద్వారా అనేక అక్రమాలు జరిగి అనర్హులకు సయితం చోటు దక్కిన వయనాన్ని అయన దుయ్యబట్టారు. ఈ కారణంచేత చాలామందికి కనీస నివాస గృహ అవసరం పెరిగిందనీ, దీన్ని దృష్టిలో ఉంచుకుని అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలకు ఈ 4వేల బహుళ అంతస్థు భవనాల్లో (జిప్లస్‌త్రీ) దశలవారీగా లబ్ధి చేకూర్చేందుకు సమగ్ర ప్రణాళికని సిద్ధం చేస్తున్నట్లు కొద్ది నెలల్లోనే కార్యరూపం దాల్చబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ లబ్ధిదారుల ఎంపిక ఆశ్రితపక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా శాస్త్రీయంగా సాగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. కేవలం అర్హత ప్రాతిపదికన మాత్రమే ఇది ఉంటుందని, వర్గాన్నీ పార్టీనీ చూడబోమని చెప్పారు.

### అంతర్జాతీయ విద్యాలయం

అంతర్జాతీయ స్థాయి విద్యని అధునాతన పద్ధతిలో అందించేందుకు ఇక్కడ అత్యంత ప్రతిష్ఠాత్మక " ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ " స్థాపనకోసం అవసరమైన అద్భుతమైన క్యాంపస్ రాబోతున్నదని, ఇందుకోసం భవన నిర్మాణాల పనులు కూడా మొదలవుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే 100 ఎకరాల స్థలాన్ని ఖమ్మం రాజమండ్రి జాతీయ రహదారిపై సేకరించామని, రూ.200కోట్ల మంజూరీలూ విడుదల అయినట్లు రెడ్డి వెల్లడించారు. మారుమూల నిరుపేద విద్యార్థినీ విద్యార్థులంతా ఇందులో మెరిట్ ప్రాతిపదికన ఉన్నత విద్యని అభ్యసించే వీలుంటుందని, ఇది ఈ ప్రాంతానికి ఒక వరమని ఆయన అన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీకి ఇప్పటికే రూ.45కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతిలో ఉన్నాయని, ఎంఎల్ఏ జారె ఆదినారాయణ కృషితో ఇది రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుతుందని, సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ నేతృత్వంలో తన సహాయ సహకారాలతో అవసరమైన సమస్త సౌకర్యాలూ భవిష్యత్తులో ఇక్కడికి వస్తాయని, అందువల్ల కాంగ్రెస్ అబ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ జారె ఆదినారా యణ, ఆత్మ కమిటీ ఛైర్మెన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మున్సి పల్ ఛైర్‌పర్సన్ అబ్యర్థిని జూపల్లి శశికళ, జూపల్లి రమేష్, పోటీలో ఉన్న ఇతర అబ్యర్థులూ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## మొదటి పేజీ తరువాయి..

స్థానిక కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ....ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్దతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలో నైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేసి, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు. ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధం ఉండటం లేదని కలెక్టర్ అన్నారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్దం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి జిల్లా ఫలితాలే రాష్ట్ర చరిత్రను మార్చేశాయి

**సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఫలితాలు రాష్ట్ర చరిత్రనే మార్చేశాయని, రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జోష్యం చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోగురువారంమాధురి ఫంక్షన్ హాల్ నుండి ఆర్టీసీ రింగ్ రోడ్డు వరకు కోలాటం నృత్యాలు, మహిళలు నెత్తిమీద బిందెలతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో కథం తొక్కారు. ర్యాలీలో అగ్రభాగాన మంత్రి పొంగులేటి, ఐడిసి చైర్మన్ విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు వాహనంపై ప్రజలకు అభివాదం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రింగ్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవాడి సంక్షేమం కొరకు పట్టించుకున్న దాఖలాలు లేవని, రెండేళ్ల ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇల్లు ఇచ్చి నిరుపేదలను ఆదుకున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చామని, త్వరలో మరో 25 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయటానికి సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాటి ఎన్టీఆర్ కాలువ సింగరేణి సహకారంతో పూడ్పించి నిరుపేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని కాంగ్రెస్ తెలుగుదేశం జనసేన పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న 23 వార్డు అభ్యర్థుల పేర్లను మంత్రి పొంగులేటి చదివి వినిపించి ఆశీర్వదించి అత్యధికమెజార్టీతోగెలిచించాలనిమున్సిపాలిటీలోని ఓటర్లను మంత్రి పొంగులేటి కోరారు. అభివృద్ధి చేశాము ఓట్లు వేయండి అంటూ పగటి కలల కంటున్న మాజీ ఎమ్మెల్యే సండ్రను 15. వేళ్ళలో అభివృద్ధి చేస్తే ఎన్నికల్లో ఎందుకు ఓడించారు అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద సవాల్ విసిరారు. శిలాఫలకాలు, మొండి గోడలతో, దర్శనమిస్తున్నాయి ఇదేనా వారి అభివృద్ధి అంటే, 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు, తాము రెండేళ్లలో నియోజకవర్గంలో నిరు పేదలకు 4500 రేషన్ కార్డులను, 3500 ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా ఎన్నో పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ పాలనలో అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రజలను కోరారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, పట్టణపార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్రావు, మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

**విప్పలమడక అభివృద్ధిలో ఎమ్మెల్యే కీలక పాత్ర గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి**

*వైరా రూరల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని వైరా మండలం విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి అన్నారు. మండలంలోని విప్పలమడక గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి శివాలయం వరకు డిఎంఎఫ్టి నిధులు రూ.7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు మంగళవారం సర్పంచ్ శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఈజిఎస్ నర్స రీలో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమిమా చక్రపాణి మాట్లాడుతూ విప్పలమడక గ్రామ అభివృద్ధిలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే హామీ మేరకు శివాలయంకు సిసి రోడ్డు నిర్మించేందుకు రూ. 7 లక్షల మంజూరు చేశారని వివరించారు. విప్పలమడక గ్రామానికి ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్డిఎఫ్ తో పాటు పలు పథకాలు ద్వారా ఎమ్మెల్యే అత్యధిక నిధులు కేటాయించారని వివరించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విప్పలమడక గ్రామాన్ని అవేర్ స్వచ్ఛంద సంస్థ దత్తత తీసుకుందని వివరించారు. ఆ సంస్థ ద్వారా కూడా త్వరలో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి విప్పలమడక గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వర్లు, న్యూ లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కాంపల్లి ధనమ్మ, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ దేవభక్తిని అర్జునరావు, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, ముత్తమాల దేవానందం, గరిడేపల్లి శ్రీనివాసరావు, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల వెంకటరత్నం, కాశిమాల సామేలు, తెళ్ళూరి వెంకటయ్య, బూర్గు నందిని తదితరులు పాల్గొన్నారు.



# పాత జ్ఞాపకం.. కొండంత అండ:

## స్నేహితుడి ప్రాణం కోసం కదిలిన 1998.99 బ్యాచ్.

*ముదిగొండ (బాణాపురం)ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

:అక్షరాలు నేర్చుకున్న చోట.. ఆటపాటలతో గడిపిన ఆ పాత రోజులు వారిని మళ్ళీ కలిపాయి. అయితే ఈసారి కలిసింది వేడుక కోసం కాదు, ఆపదలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం. స్నేహం అంటే కేవలం సరదాలే కాదు, కష్టంలో వెన్నుతట్టి నిలవడమని నిరూపించారు బాణాపురం ప్రభుత్వ పాఠశాల 199899 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు. కలచివేసిన స్నేహితుడి అనారోగ్యం. ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన షేక్ నాగుల్ అహ్మద్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగుల్ అహ్మద్ వైద్యం కోసం ఇబ్బంది పడుతున్నారనే విషయం ఆయనతో కలిసి చదువుకున్న పాత మిత్రులకు తెలిసింది. దాదాపు 25 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహితులంతా నాగుల్ పరిస్థితి చూసి చలించిపోయారు. స్నేహ హస్తం.. రూ. 50 వేల ఆర్థిక సాయం. "మేమంతా ఉన్నాం" అంటూ అభయమిచ్చిన మిత్రులు గార్లపాటి రంగారావు, తుపాకుల గురవయ్య, ఆత్మకూరి ఉపేందర్, తోట దాసు, అనాసి ఉపేందర్, రామకృష్ణ తదితరులు కలిసి వెంటనే స్పందించారు. తమ వంతుగా చందాలు సేకరించి, రూ. 50,000 (యాభై వేల రూపాయలు) నగదును సమకూర్చారు. ఈ ఆర్థిక సాయాన్ని నాగుల్ అహ్మద్ భార్య హిమాంబికి అందజేసి, తమ మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన మిత్రుల గొప్ప మనసును చూసి బాధితుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదర్శంగా నిలిచిన బాణాపురం మిత్రులు. పదవులన్నా, హోదాలన్నా రావచ్చు కానీ.. చిన్ననాటి స్నేహం వెలకట్టలేనిదని ఈ మిత్రులు చాటిచెప్పారు. ఆపదలో ఉన్న స్నేహితుడిని ఆదుకోవడంలో బాణాపురం పూర్వ విద్యార్థులు చూపిన చొరవను గ్రామస్తులు మరియు మండల ప్రజలు అభినందిస్తున్నారు.



# వైరా మున్సిపాలిటీ 3 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా ఉమాదేవి ఎన్నికల ప్రచారం

*వైరా టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 3వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ సిపిఐ పార్టీలు మద్దతుతో పోటీచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా ఉమాదేవి గెలుపును కోరుకుంటూ కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. 3 వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి, వార్డు అభివృద్ధి కి సంబంధించిన నిధులు మంజూరు, మొదలైన అంశాలు మాలోతు రాందాస్ దృష్టికి తెచ్చి పరిష్కరిస్తానని బొర్రా ఉమాదేవి అన్నారు. 3 వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం యిచ్చారని, వైరా సమగ్ర అభివృద్ధికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేస్తున్న ప్రయత్నాలకు మీరందరూ చేయూతనివ్వాలని, అందుకుగాను" హస్తం"గుర్తు కే ఓటు వేసి తనను గెలిపించాలని 3వ వార్డు ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ పార్టీ టౌన్ ఏదునూరి సీతారాములు, వైరా 3 వ డివిజన్ అధ్యక్షుడు పర్స రవి, వైరా కాంగ్రెస్ పార్టీ 3 డివిజన్ ఉపాధ్యక్షుడు ఏదునూరి శ్రీను, (బుజ్జి ) కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా రాజశేఖర్, పర్స రామకృష్ణ, ఏదునూరి చిన్న వెంకన్న, ధర్నా ఉపేందర్, ఏదునూరి చిన్న కోటయ్య, పర్స వెంకట్ గౌడ్, సురభి శ్రీను, పర్స శ్రీను, చింతల నరసింహారావు, మోటపోతుల భద్రాచలం, బొర్రా కిరణ్, ఉయ్యూరు సతీష్, సురభి నాగేశ్వరరావు, గాలిబు సైదులు, చింతల సైదులు, ఏదునూరి విజయ్, సురబత్తుల అప్పన్న పాల్గొన్నారు.



# 7,8 వార్డులలో బిఆరఎస్ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 7,8 వార్డులలో పోటీ చేస్తున్న బిఆరఎస్ అభ్యర్థులు గురువారం ముమ్మర ప్రచారం చేశారు. 8వ వార్డు అభ్యర్థిని కాసాని నాగ పద్మ గడప గడపకు తిరుగుతూ చిన్న, పెద్ద తేడా లేకుండా అందర్ని ఆప్యాయంగా పలకరిస్తూ మన్ననలు పొందుతున్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అదే విధంగా 7వ వార్డులో పోటీ చేస్తున్న కొల్లి రవి కిరణ్ గెలుపును కాంక్షి స్తూ గురువారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా జరిపారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, ధర్మ, వెంకన్నబాబులతో కలిసి ఓటర్లను అభ్యర్థి భారీ మెజార్టీతో రవి కిరణ్‌ను గెలిపించాలని కోరారు.








# మద్యం మత్తులో వ్యక్తి మృతి

*కామేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*



మద్యం మత్తులో వ్యక్తి మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితా పురం పశువుల సంతలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామ సమీపంలోని తాటాకుల తండా కు చెందిన లావుడియా బాలు (56) బుధవారం పండితాపురం పశువు ల సంతకు వెళ్తానని ఇంట్లో చెప్పి తమ గ్రామం నుండి బయలుదేరి పండితాపు రం పశువుల సంతకు చేరుకున్నాడు. తా ను విపరీతంగా మద్యం సేవించి ఇంటికి వెళ్ళకుండా సంత ఆవరణలో రాత్రి నిద్రిం చాడు. గురువారం ఉదయం సంతను శు భ్రం చేయడానికి గ్రామ పంచాయతీ సి బ్బంది రావడంతో నిద్రపోతున్న బాలు ను ఎంత లేపిన లేవకపోవడంతో చనిపోయాడని నిర్ధారించుకొని తమకు గ్రామ పంచాయతీ సిబ్బంది సమాచారం అం దించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుమారుడు నాగేంద్రబాబు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై తెలిపారు.

# నకిలీ ఆధార్ కార్డులతో వాహనాల రిజిస్ట్రేషన్లు.

**కొందరు ఏజెంట్ల పై రవాణా శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు.**

**ఇక ఈ ఆధార్ తోనే వాహనాల రిజిస్ట్రేషన్లు.**

**జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్.**

*ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.*

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో కొందరు ఏజెంట్లు నకిలీ ఆధార్ కార్డులతో వాహనాల రిజిస్ట్రేషన్లు చేస్తూ కొత్త దందాకు తెర లేపారు. ఫైనాన్స్ కట్టని వాహనాలకు కొందరు ఏజెంట్లు కార్యాలయ సిబ్బంది సహకారంతో ఫోర్జరీ పత్రాలు సృష్టించి, నకిలీ ఆధార్ కార్డులతో కొత్త రిజిస్ట్రేషన్లు నిర్వహించడం వెలుగు చూసింది.



ఇప్పటికే రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు పలుమార్లు సోదాలు సైతం నిర్వహించారు. అయినా కొందరు సిబ్బంది ఏజెంట్లలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. నకిలీ ఆధార్ కార్డుల వ్యవహారంలో గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి జగదీష్ ను ప్రభాతవార్త ప్రతినిధి కలవడంతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు.. నకిలీ ఆధార్ కార్డుల తో వాహనాల రిజిస్ట్రేషన్ల విషయం తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విషయంపై ఖమ్మం టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఇకపై ఆర్టిఏ కార్యాలయంలో ఈ ఆధార్ వెరిఫికేషన్ అనంతరమే వాహనాలు రిజిస్ట్రేషన్లు జరుగుతాయని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధన ప్రకారం నడుచుకోవాలని, ఫోర్జరీ పత్రాలు సృష్టించి ఏజెంట్ల సహకారంతో అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిట్నెస్ నిర్వహించే వాహనాలు విధిగా కార్యాలయానికి తీసుకురావాలని నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని ఆయన సూచించారు.

# నిషేధిత గంజాయి పట్టివేత..

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయం వద్ద ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సి హెచ్.శ్రీనివాస్, తమ సిబ్బంది కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమా నాస్పదంగా వస్తున్న ఒక (టీజీ 08 హెచ్ క్యూ 9088 నెంబర్ గల కారు ను ఆపి తనిఖీ చేయగా దానిలో 15.070 కేజీ ల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు తరలి స్తున్నట్లుగా నిందితుల విచారణలో వెల్లడయ్యింది. ఈ గంజాయి కేసులో రంగారెడ్డి జిల్లాకు చెందిన రఘు విష్ణోయి, రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్పూర్ జిల్లాకు చెందిన శేఖర్ రామ్ లు పట్టుబడ్డారు. వీరు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తున్నట్లు వెల్లడించారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,1 కార్ ,2 సెల్ ఫోన్లు మరియు ఇద్దరు ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.10,73 ,500) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు. ఈ తనిఖీలలో కానిసే ్టబుల్స్ సుధీర్, వెంకట్, హరీశ్, విజయ్ వీరబాబు, ఉపేందర్ లు పాల్గొన్నారు.



కాగా గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ,ఈ ఎస్ కే.తిరుపతి అభినందించారు.

# యువత అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఐటీడీఏ పీవో బి. రాహుల్



భద్రాచలం ప్రభాతవార్త :

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవితంలో స్థిర పడటానికి ఉన్న ఊరిలోనే కాకుండా తప్పనిసరిగా బయట ప్రపంచంలో అడుగులు వేస్తూ అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ పొందుతున్న గిరిజన యువతి యువకులు శిక్షణ పూర్తవుతున్న సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో గిరిజనులకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా అన్ని విభాగాలు తిరిగి వివరాలు సేకరించి ఐటీడీఏ పీవోను తన ఛాంబర్ లో కలిసి విభాగాలకు సంబంధించిన పలు వివరాలు మరియు తీసుకుంటున్న మూడు కోర్సుల శిక్షణకు సంబంధించిన అంశాలు పిఓకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన యువతీ యువకులకు పలు సూచనలు ఇస్తూ, డ్రోన్ ఆపరేటర్, కంప్యూటర్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్, రిసెప్షన్ నిస్ట్ అసోసియేషన్ శిక్షణ తీసుకుంటున్న యువతి,యువకులు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్నప్పుడు ఎక్కువ శాతం ఇంగ్లీషులోనే మాట్లాడాలని, శిక్షణ తీసుకునేటప్పుడే ఒకరికి ఒకరు తప్పులు ఉన్న ఇంగ్లీషులోనే మాట్లాడుకొని తప్పులు సరిదిద్దుకోవాలని, ఇలా మాట్లాడడం వలన వ్యక్తిగతంగా కాన్ఫిడెన్స్ పెరుగుతుందని అన్నారు. ఐటీడీఏలో ఉన్న విభాగాలు గిరిజన సంక్షేమం కోసమే పనిచేస్తున్నాయని, ముఖ్యంగా విద్యా, వైద్యం, గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, గిరిజన రైతులకు వ్యవసాయంలో మెలకువలు మరియు వారికి సబ్సిడీ ద్వారా కరెంటు, బోరు మోటర్లు, నిరుద్యోగ యువతీ యువకులకు పలు శిక్షణలు అందించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, గిరిజన విద్యార్థుల పై చదువులకు ఆర్థిక సహాయం, మారుమూల ప్రాంతం గిరిజనులకు వైద్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 60 రోజులపాటు శిక్షణ తీసుకున్న యువతీ యువకులు తప్పనిసరిగా ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసి అనుకున్న ఉద్యోగం వచ్చేవరకు కుటుంబాలను పోషించుకోవాలని, అలాగే మీరు నేర్చుకున్నది పదిమంది గిరిజన యువతి యువకులకు తెలిసే విధంగా చేసి వారు కూడా ఇటువంటి శిక్షణలు తీసుకొని ఉద్యోగ అవకాశాలు పొందేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి చర్లలో డివిజన్ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

## - నూతనంగా నిర్మించిన పోలీస్ శాఖ గ్రౌండ్‌లో ప్రారంభం

చర్ల , ఫిబ్రవరి 5,( ప్రభాతవార్త ):

చర్ల మండలంలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో నేటి నుండి సిఎం కప్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సిఎం కప్ క్రీడల కన్వీనర్ ఎంపిడివో ఈదయ్య సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడాపోటీల్లో కబడ్డీ ఖఖో వాలీబాల్ ఫుట్ బాల్ క్యారమ్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు.కావున చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాలకు చెందిన క్రీడాకారులు ( యువతి,యువకులు ) పాల్గొని పోటీలను విజయవంతం చెయ్యాల్సిందిగా కోరారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కలదు.మరిన్ని వివరాలకు ఎంపిడివో సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడలను తిలకించి విజయవంతం చెయ్యాలని అన్నారు.

# మారాయిగూడెం జాతరకు పోటెత్తిన భక్తజనం

## - శ్రీ సమ్మక్క సారలమ్మలకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం, ఐటీడీఏ పీవో రాహుల్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామమైన మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు గురువారం భక్తులు పోటెత్తారు ఈనెల మూడవ తేదీ నుండి జాతర ప్రారంభమైంది గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది



గురువారం తల్లిదేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చింది ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయ నృత్యాలు కొమ్ము డాన్సులు డప్పు వాయిద్యాలు నడుమ అమ్మవారిని గద్దెలపైకి తీసుకువచ్చారు.

## - అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే, పిఓ

భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్ గురువారం మారాయిగూడెం గ్రామం సందర్శించి శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనేకమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై చర్చించిన పాలకవర్గం

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం గురువారం సర్పంచ్ పెద్దెి చిన్నక్క అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామపంచాయతీలోనున్న పలు ప్రజా సమస్యలపై చర్చించారు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి వర్క్ షాప్ గ్రామం వరకు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్య రహదారుల నిర్మాణం దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి లోపలికి సంతను ఏర్పాటు చేయడంపై పాలకవర్గం చర్చించారు అనంతరం సర్పంచ్ చిన్నక్క గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరెడ్డి సతీష్ కార్యదర్శి నరేష్ పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌లో భాగంగా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని, ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి, స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదని,మరిన్ని వివరములకు 9966 588 688, 9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.




# గురుకులాల్లో చేరే విద్యార్థులకు ప్రత్యేక సెల్ ఏర్పాటు

## - ఐటీడీఏ పీవో బి. రాహుల్

భద్రాచలం ప్రభాతవార్త :



తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో గిరిజన బాలబాలికలకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తున్నందున, ఈ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశంనకు గిరిజన బాల బాలికలు సులభంగా దరఖాస్తు చేసుకోవడానికి ఐటీడీఏ భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్లో తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు సంబంధించిన బ్రోచర్ ను ఆయన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, ఖమ్మం జిల్లాలోని సింగరేణి మండలలో ఈ పాఠశాలలు నడపబడుతున్నాయని, ఈ పాఠశాలల్లో ఆరో తరగతిలో బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు కలవని, ఆరవ తరగతిలో దరఖాస్తులు చేసుకోవడానికి ఐదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, ఐదవ తరగతి స్టడీ సర్టిఫికెట్, రేషన్ కార్డ్, కులం, ఆదాయ దృవీకరణ పత్రం జిరాక్స్ ప్రతులు తీసుకొని భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెల్ ను సంప్రదించి వంద రూపాయలు చెల్లించి ఆన్లైన్ ద్వారా ఎంట్రన్స్ పరీక్షలకు అప్లై చేసుకోవాలని, ఈ ఆన్లైన్ వెసులుబాటు,ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఎం ఆర్ ఎస్ సిబ్బంది వినేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ ముత్యాలమ్మ పండుగ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



పర్ణశాల గ్రామపంచాయతీ గోవిందాపురం గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు గ్రామ జాతరకు ముఖ్య అతిథిగా భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ పాల్గొని అమ్మవారికి పూలు పళ్ళు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారు ఆశీస్సులు ఎప్పుడు ప్రజలు అందరిపై ఉండాలని ఆమె గ్రామదేవతను వేడుకున్నారు ప్రతి సంవత్సరం గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు సుభిక్షంతో ఉండాలని పిల్లలు పెద్దలు మహిళలు యువకులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శ్రీధర్ పూజారి తెల్లం సమ్మయ గ్రామ పెద్దలు తెల్లం వీరస్వామి తెల్లం ఆదయ్య కురసం నాగేశ్వరావు సున్నం వెంకటస్వామి ఎట్టి సీతయ్య మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి తెల్లం బీమరాజు తెల్లం హరిక్రిష్ణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోడ్లపై ప్రయాణం నిత్యం ప్రమాదకరం..

- ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ నిర్వాకం..!?
- కోట్లు ఖర్చు చేసినా తప్పని కష్టాలు..
- ప్రధాన రహదారి, పాపకొల్లు క్రాస్ రోడ్, రావి చెట్టు బజార్ రోడ్లు ఆక్రమణ..
- ప్రజల రాకపోకలకు తీవ్ర అవస్థలు

జూలూరుపాడు, ప్రభాతవార్త ఫిబ్రవరి 5:





మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఆక్రమణలకు గురైంది. నాలుగు కోట్లు ఖర్చు చేసి మండల కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ఏడాది గడవకముందే రోడ్డు అధ్వాన్నంగా తయారయింది. ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ నిర్వాకం కారణంగా కోట్ల రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులు ప్రజల సమస్యను తీర్చలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణాలోపం కారణంగా పనులు ఇష్టారాజ్యంగా జరగటంతో ప్రజానీకం రాకపోకలకు అవస్థలు పడుతోంది. దీంతోపాటు మండల కేంద్రంలోని పాపకొల్లు వెళ్లే రోడ్డు మార్గం విస్తరణ కోసం మరో కోటి రూపాయలతో కొద్దిరోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనుల విషయంలో సైతం ఆర్ అండ్ బి ఇంజనీర్లు నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే పనులు ప్రజల రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉంది. కానీ ఇంజనీర్లు వ్యవహరిస్తున్న తీరు ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీప నుంచి సాయిబాబా ఆలయం వరకు రోడ్డును విస్తరించడంతోపాటు రెండు వైపులా సైడ్ డ్రైవ్ నిర్మాణం చేపట్టారు. సైడ్ డ్రైన్ నిర్మాణం కూడా లోపభూయిష్టంగా మారడంతో మురికి నీరు ప్రవాహానికి అనుకూలంగా లేకుండా పోయింది. అంతేగాక ప్రధాన రహదారికి రెండు వైపులా రోడ్డు పలుచోట్ల ఆక్రమణలు జరిగాయి. దీంతోపాటు పాపకొల్లు క్రాస్ రోడ్, జూలూరుపాడు గ్రామంలోకి వెళ్లే రావి చెట్టు బజార్ మార్గంలో సైతం ఆక్రమణలతో రోడ్డు పూర్తిగా మూసుకుపోయింది. ఎంతో కాలంగా రోడ్లు ఆక్రమణలకు గురవుతున్నా గాని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కనీస చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాత్రింబవళ్లు నిత్యం భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ నిర్మాణంలో సైతం ఆర్ అండ్ బి ఇంజనీర్లు నిబంధనలను ఎంత మాత్రం పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. డివైడర్ల మధ్యలో ఎక్కడబడితే అక్కడ రోడ్డు దాటేందుకు చిన్నచిన్న మార్గాలను ఏర్పాటు చేశారు. దీని కారణంగా రోడ్డుపై అతి వేగంగా వాహనాలు ప్రయాణించే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధాన రహదానికి రెండు వైపులా రోడ్డు ఆక్రమణకు గురవటం, డివైడర్ నిర్మాణం అస్తవ్యస్తంగా జరగడం కారణంగా రోడ్డు ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రం నుంచి పాపకొల్లు గ్రామానికి వెళ్లే రోడ్డు సైతం నిత్యం రద్దీగా ఉంటుంది. క్రాస్ రోడ్ సమీపంలోనే గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, సొసైటీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సైతం ఉన్నాయి. దీని కారణంగా ఈ మార్గం ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం జరుగుతోంది. మండల కేంద్రం ప్రధాన రహదారితో పాటు పాపకొల్లు క్రాస్ రోడ్, రావిచెట్టు బజారు వెళ్లే మార్గంలో రోడ్డు పైనే దుకాణాలు వెలిసాయి. రోడ్డు ఆక్రమణలతో ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం సమస్య పరిష్కారానికి కనీస చర్యలు చేపట్టక పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల కేంద్రంతో పాటు పాపకొల్లు క్రాస్ రోడ్, రావి చెట్టు బజార్ సెంటర్ మార్గాల్లో రోడ్డు ఆక్రమణలను తొలగించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## కరుణగిరిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వినతి పత్రం

- అంబేద్కర్ యువజన సంఘానికి హామీ ఇచ్చిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5 :



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి సాయి కృష్ణ నగర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు అంబేద్కర్ కమిటీ కరుణగిరి వాస్తవ్యులు రాజీవ్ గృహ కల్పన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కరుణగిరి, సాయి కృష్ణ నగర్ యందు బడుగు బలహీన వర్గాలు ,(ఎస్సీ, ఎస్టీ, బీసీ) గత 15 సంవత్సరం నుంచి నివాసం ఉంటున్నారని అందులో అంబేద్కర్ విగ్రహం లేని లోటు కొట్ట వచ్చినట్టు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ, వీలైనంత తొందరగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫు నుంచి సహకారం కావాలని సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. దినికి సంబంధించి తుంబూరు దయాకర్ రెడ్డి స్పందిస్తూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తామని సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం తరపున బూరుగు అప్పారావు, కందుల బాబు, గండమాల ప్రభాకర్, బుర్రి నరసింహారావు, మోదుగు నాగేశ్వరరావు, పందెం శేఖర్, చీకటి శ్రీను, శరత్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు అమలు

- ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :

2025 నవంబర్ 21 నుంచి నాలుగు కొత్త కార్మిక కోడ్ లు అమలు లోకి వచ్చాయని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి, నాలుగు సమగ్ర కార్మిక కోడ్ లను అమలులోకి తీసుకువచ్చిందని అన్నారు. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశ పరిస్థితుల కోడ్ 2020 లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్ ప్రకారం ఈపిఎఫ్ వేతనాల నిర్వచనం ఏకరీతిగా అమలులోకి వచ్చిందని అన్నారు. వేతనాలు అంటే బేసిక్ పే, డియర్నెస్ అలవెన్స్ , రిటైనింగ్ అలవెన్స్ కలిపి తీసుకోవాలనీ, హౌస్ రెంట్ అలవెన్స్ , బోనస్, ఓవరైమ్ అలవెన్స్, కన్వేయెన్స్ అలవెన్స్, కమీషన్, ఇతర సౌకర్యాల విలువలను వేతనాల నుండి మినహాయించాలని తెలిపారు. అయితే ఈ మినహాయింపులు మొత్తం వేతనంలో 50 శాతం కంటే ఎక్కువైతే, అదనపు భాగాన్ని తిరిగి వేతనాల నిర్వచనంలో కలపాలని అన్నారు. నూతన విధానాల వల్ల ఈపిఎఫ్ కాంట్రిబ్యూషన్ బేస్ పెరుగుతుందని, ఉద్యోగులకు పిఎఫ్ డిడక్షన్ ఎక్కువైనా, రిటైర్మెంట్ సేవింగ్స్ పెరుగుతాయని , యజమానులకు కాంప్లయెన్స్ స్పష్టత వస్తుందని, వేతనాలను కృత్రిమంగా తగ్గించడం కష్టమవుతుందని, ఈ మార్పులు ఉద్యోగుల భవిష్యత్ భద్రతను బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్మిక కోడ్ లు ఆత్మనిర్బర్ భారత్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని, కార్మికుల సంక్షేమం, వ్యాపార సౌలభ్యం మధ్య సమతుల్యతను కాపాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని, ఈ కోడ్ ల క్రింద లభించే ప్రయోజనాలను వినియోగించుకోవాలని యజమానులకు, ఉద్యోగులకు వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో సూచించారు.

## టాలెంట్ టెస్ట్‌లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు సుచిరిండియా ఫౌండేషన్ హైదరాబాద్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సి.వి.రామన్ ఒలంపియాడ్" టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో అద్వితీయ ర్యాంకులు సాధించి యంగ్ జీనియస్ అవార్డులను పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు తెలిపారు. ఈ ఒలంపియాడ్ టెస్ట్ లో గీతాంజలి పాఠశాల విద్యార్థి ఎం. నైనిష, రాష్ట్రస్థాయి 2వ ర్యాంక్ ను, పి. నవదీప్ రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్ ను, వి. నిహాస్ సాయి రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్ ను, వై. కార్తికేయ రాష్ట్రస్థాయి 5వ ర్యాంక్ ను సాధించారు. వీరికి హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన కార్యాక్రమంలో"యంగ్ జీనియస్ అవార్డులను" ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ . ఎమ్మెల్సీ లు చింతమనేని ప్రభాకర్, ఘంటా. శ్రీనివాసరావు, ఫౌండేషన్ చైర్మన్ సిహెచ్. కిరణ్ లు అందచేసారు. యంగ్ జీనియస్ అవార్డులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.వి . అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## రేపటి నుండి నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడలు

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 5(ప్రభాతవార్త):



ఖమ్మం జిల్లా కేంద్రం సర్దార్ పటేల్ స్టేడియంలో రేపటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్, కరాటే , జూడో, చెస్, క్యారమ్స్, యోగ, విజ్లింగ్, సాఫ్ట్బాల్ తదితర క్రీడాంశాలకు ఉదయం నుండి పోటీలు జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారిని శైలజ లక్ష్మి ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, బియ్యని కృష్ణయ్య క్రీడల ఇంచార్జ్, గౌస్, ఒక ప్రకటనలో తెలియజేశారు . రఘునాథపాలెం ఖమ్మం అర్బన్ మండలంలోని క్రీడాకారులందరూ సకాలంలో హాజరై క్రీడలను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో అఫీషియల్స్ సునీత నాగుల్ మీరా, జిల్లా కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్ రాము పారిజాతం రోజా, విజయ కుమారి, రామారావు కుదుస్ లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 22లోపు ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు సమర్పించాలి

- షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు వెంకటేశ్వర్లు

ఖమ్మం విద్యా విభాగం, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :ఖమ్మం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల పాటు ఉచిత శిక్షణ అందించే ఫౌండేషనల్ కోర్సు ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు ఎస్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి భోజన, వసతితో కూడిన 5 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన 100 మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు, మైనారిటీ లకు కలిపి 15 శాతం, ఓవరాల్ మహిళలకు 33.3 శాతం, దివ్యాంగులకు ఐదు శాతం చొప్పున రిజర్వేషన్ పాటించడం జరుగుతుందని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు.

## నేడు అండర్15 జిల్లా రెజ్లింగ్ జట్టు ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేపు 6 తేదీన కొత్తగూడెం లోని ప్రగతి మైదాన్న గ్రౌండ్ నందు అండర్ 15 బాల,బాలికల రెజ్లింగ్ జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో 2011 12, 201213 సంవత్సర జన్మించి, 14 ,15 సంవత్సరముల వయసు కలిగిన బాల,బాలికలు ఈ ఎంపిక పోటీలకు అర్హులని బాల, బాలికలు ఒరిజినల్ ఆధార్ కార్డ్ మరియు పుట్టిన తేదీ సర్టిఫికెట్ తో ప్రగతి మైదానం నందు ఉదయం 9 గంటలకు హాజరు కావలసిందిగా కాశీ హుస్సేన్ సూచించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8వ తేదీన ఆదివారం హైదరాబాదులో తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యం నందు జరిగే అండర్15 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. వివరాలకు పి.కాశీ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్, సెల్ నెం 8309529743 ను సంప్రదించవలసిందిగా కోరారు.




## యువ మహిళా న్యాయవాది హత్యకు బార్ ఖండన...

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**





చేవెళ్లకు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తూ, గురువారం ఉదయం కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, కే. చిన్నికృష్ణ, ఉప్పు అరుణ్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి, జిల్లా కోర్టు మెయిన్ గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వ్యక్తులపై మాత్రమే కాకుండా, మొత్తం న్యాయ వ్యవస్థపై జరుగుతున్న దాడులేనని వారు స్పష్టం చేశారు. యువ న్యాయవాది స్వప్న గతంలో మూడుసార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ సంబంధిత అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరించారని, నాలుగోసారి ఆమె తన ప్రాణాలతో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాల్సిన సమయంలో దుండగుల చేతుల్లో ఆమె భవిష్యత్తు చిద్రమైందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక హత్య మాత్రమే కాదని, పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యానికి, పాలనా వైఫల్యానికి వచ్చిన ఘోర ఫలితమని న్యాయవాదులు తీవ్రంగా విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్వప్న తల్లికి మరియు ఆమె సహచరులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, న్యాయవాదుల రక్షణ చట్టం అమలులోకి వచ్చే వరకు న్యాయవాదులు నిద్రపోరని స్పష్టం చేశారు. ప్రతి స్వరం ఒక ఉద్యమంగా మారుతుందని, ప్రతి న్యాయవాది ఒక అగ్నికణంగా మారతాడని హెచ్చరించారు. స్వప్న కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరూ అండగా నిలుస్తారని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐలు, ఐఎల్పిఎ, ఐఏఎల్, న్యాయవాది పరిషత్ ప్రతినిధులతో పాటు మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచాలి...

**- ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**




స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్‌కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, పాల్గొన్నారు.




## విద్యుత్ ఫెన్సింగ్ ప్రాణాంతకం

**- పంటల రక్షణ పేరుతో అడవి జంతువులకు హాని చేయొద్దు...**

**- ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఫెన్సింగ్ చేయవద్దు**

**- ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గొట్టిముక్కుల మహేందర్ హెచ్చరిక**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు వరి పొలాలు, వ్యవసాయ భూముల చుట్టూ అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్రమైన విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. ఈ ప్రమాదాల కారణంగా గతంలో అనేక చోట్ల రైతులు, వ్యవసాయ కూలీలు, అలాగే పశువులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్లకు నేరుగా లేదా అనధికారికంగా వైర్లు అనుసంధానించి ఫెన్సింగ్ చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇది అత్యంత ప్రమాదకరమైందని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో లేదా వర్షాకాలంలో ఈ ఫెన్సింగ్ మరింత ప్రమాదకరంగా మారి, పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు తెలియక తాకితే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. విద్యుత్ ఫెన్సింగ్ కారణంగా కేవలం మనుషులకే కాకుండా, ఆవులు, ఎద్దులు, మేకలు వంటి పశువులు కూడా విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడుతున్నాయని ఎస్ఈ తెలిపారు. ఇది వారి కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాల భద్రతే విద్యుత్ శాఖ ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. రైతులు, ప్రజలు తమ వరి పొలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయరాదని, పంట రక్షణ కోసం సురక్షి తమైన ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని ఎస్ఈ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సోలార్ ఆధారిత ఫెన్సింగ్, గార్డింగ్, ఇతర సురక్షి త వ్యవసాయ పద్ధతులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా అక్రమ విద్యుత్ ఫెన్సింగ్ ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఈ కోరారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## కాలనీ రోడ్డుపై అర్ధరాత్రి గోదావరి ఇసుక ప్రత్యేక్షం

**లక్ష్మీ ్మదేవిపలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



లక్ష్మి ్మదేవి పల్లి మండలం లోతువాగు గ్రామ పంచాయతీ జయ శంకర్ కాలనీ రోడ్డుపై టిప్పర్ లారీ లో తరలించే ఇసుక ప్రత్యక్షం కావడంతో స్థానిక ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రజలు నడిచే దారి మూసే విధంగా ఇసుక వేయడం తో గ్రామ ప్రజలు అగ్రహిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో పోలీస్ అధికారులు అక్రమ ఇసుక వాహనాల తనిఖీ చేపడుతున్నరానే సమాచారం తెలుసుకున్న లారీ డ్రైవర్ ఇసుక ను కాలనీ రోడ్డు పై అన్లోడ్ చేసి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. ఇసుక కుప్పను తొలగించి రోడ్డు మార్గాన్ని సరిచేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# దేవుడే దిక్కూచి....

**- సాయం కోసం ఎదురుచూపు**

**- గుండె జబ్బుతో తల్లి...**

**- వింత జబ్బుతో కుమారుడు**

**- ఆసుపత్రి పాలైన నిరుపేద కుటుంబం...**

**పాల్వంచ,ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**





దేవుడు సైతం కరుణించలేదు ఈ కుటుంబానికి,అసలే నిరుపేద కుటుంబమైన వీరికి మరింత భారంగా అనారోగ్య సమస్యలు వచ్చిపడ్డాయి.కూలి నాడు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాన్ని సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.తల్లి గుండె సంబంధిత వ్యాధితో పోరాడుతుండగా,కుమారుడికి వింత అనారోగ్యం వచ్చి ఇద్దరూ ఆసుపత్రి పాలయ్యారు.సరైన చికిత్స చేయించుకోవాలనుకున్నా చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో మంచానికి పరిమితమయ్యారు.ప్రస్తుతం ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో తమ వద్దున్న డబ్బులతో చికిత్స పొందుతున్నారు.అయితే అసలైన పూర్తి చికిత్సకు లక్షల రూపాయలు అవసరమని డాక్టర్లు చెప్పడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ఎవరైనా సాయం చేసి ఆపన్న హస్తం అందించకపోతారా అని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.పాల్వంచ మండలం పుల్లయ్య గూడెం గ్రామానికి చెందిన కాశీమల్ల కమలాకర్ అనే వ్యక్తికి "పెంకియాన్ ప్రాబ్లం" (శరీరంలో నీటి శాతం ఎక్కువై పల్స్ రేట్ పడిపోయే సమస్య) వచ్చింది. దీంతో అతడు మంచానికి పరిమితమయ్యాడు.ఇది నాలుగోసారి జరిగిందని స్థానికులు తెలిపారు.ఇక అతని తల్లికి గుండె సమస్యతో బాధపడుతూ స్టంట్ వేయాల్సిన అవసరం ఏర్పడింది.కూలి నాడు చేసుకుని జీవించే ఈ కుటుంబంపై అనారోగ్య సమస్యలు పెనుబారంగా వచ్చిపడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని వారు వేడుకుంటున్నారు.సాయం చేయాలనుకునే వారు 9010255365 నంబరుకు ఫోన్‌పే ద్వారా కమలాకర్‌కు అందజేయవచ్చని కోరుతున్నారు.

# విశ్రాంత వీరుల అరెస్టులు బాధాకరం...

**- పెన్షనర్స్ యూనియన్ నాయకుల ఖండన...**



చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 5:

2024 మార్చి తర్వాత ఉద్యోగ విరామం అయినటువంటి ఉద్యోగస్తుల జిపిఎఫ్, గ్రాటివిటీ, కమిటేషన్ , ఈఎల్ ఎన్క్యాష్మెంటు ప్రభుత్వం ఇవ్వకుండా 63 సంవత్సరాలు పైబడిన వారిని అక్రమంగా అరెస్టు చేయటాన్ని తమ సంఘం ఖండిస్తుందని వారు తెలిపారు...రిటైర్మెంట్ అయిన వెంటనే ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం 23 నెలలు అయినప్పటికీ ఇంతవరకు రిటైర్మెంట్ ఉద్యోగస్తులకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు. బక్క జడ్సన్ నాయకత్వంలో పెన్షనర్లు గవర్నర్ ను కలవడానికి రాజభవన్ కి శాంతియుతంగా వెళ్తుంటే వృద్ధులు అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయటం హేయమని వారు విమర్శించారు అనేకమంది పెన్షనర్లను హైదరాబాద్ వెళ్లకుండా అక్రమంగా స్థానిక పోలీస్ స్టేషన్లో అరెస్టులు చేయటం ప్రభుత్వానికి మంచిది కాదని వారు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఏకకాలంలో నిధులు విడుదల చేయాలని, అలాగే అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయినా వారిలో నాయకులు అంబటి శాంతయ్య, ఎండి రహముద్దీన్, పొన్నంరామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

**- అబద్దాల మాటలతో మోసగించిన కాంగ్రెస్ పార్టీ**

**- మధిర అభివృద్ధి జరిగింది టీఆర్ఎస్ పాలనలోనే**

**- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



మధిర ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

మధిర మున్సిపాలిటీ నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో సిపిఐ సిపిఎం రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 6 గ్యారంటీల హామీ పత్రాలను ప్రజలకు పంచి వంద రోజుల్లో అమలు చేస్తామని వాగ్దానం చేశాడని ఇప్పటివరకు వాటిని నిలవ నెరవేర్చలేదని అన్నారు. రైతులకు రైతుబంధు మహిళలకు రూ. 2500 వృద్ధులకు వితంతవులకు వికలాంగులకు పెంచుతామన్న పెన్షన్ జాడలేదని, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తులం బంగారం మాటే మర్చిపోయారని విమర్శించారు. గ్రామాల అభివృద్ధి పట్టణాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్న క్రమంలో గత ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలలో మౌలిక వసతుల కల్పన జరిగిందని అన్నారు. సాగు తాగు నీటిని అందించడంతోపాటు రైతులకు పంటల సాగుకు మద్దతుగా నిలుస్తూ రైతుబంధును రైతు భరోసాను అందించడం జరిగిందని అన్నారు. అధికారం చేపట్టిన తర్వాత ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని రైతుబంధు ఎగ్గొట్టారని విమర్శించారు. రెండేళ్ల కాలంగా మడుపల్లి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని ప్రజలు దీనిని గుర్తించాలని కోరారు. మధిర అభివృద్ధి జరగాలంటే ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే సాధ్యమవుతుందని సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. 15 ఏళ్లుగా భట్టి విక్రమార్కను గెలిపిస్తున్న తమకు మిత్రపక్షంగా చివరి వరకు నమ్మించి మోసగించారని మడుపల్లి గ్రామంలో కమ్యూనిస్టుల ఐక్య కూటమితో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. మడుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఓట్లు అడిగేందుకు వచ్చేవారు ఈ గ్రామ ప్రజలకు చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ అన్నారు. ఎన్నికలలో ఓట్లు అడిగేందుకు వస్తున్న కాంగ్రెస్ వారిని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల విషయాన్ని ఆరు గ్యారెంటీ ల పై నిలదీయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు, ఊట్ల కొండలరావు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**- ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటా**

**- ఎన్నికల ప్రచారంలో కటుకూరు సుజాత**





కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

డివిజన్ ప్రజలు అత్యధిక మెజార్టీతో తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని 57వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కట్టుకూరి సుజాత వాగ్దానం చేస్తున్నారు. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె ఓటర్లను కలుసుకొని అభ్యర్థించారు. ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరుకుంటున్నారు తొలిసారిగా ముందుకు వస్తున్నారని అఖండ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరుతున్నారు భర్త కొండ్ర శేఖర్ తో కలిసి డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజలే నా వాళ్ళని వారి సమస్యల పరిష్కారమే నా లక్ష్యమని అన్నారు తనపై నమ్మకంతో పార్టీ బి ఫారం ఇచ్చిందని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్లో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలలో మరింతగా దూసుకుపోతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# దంతెలబోర పాఠశాలలో సహాయ కార్యక్రమం

**- గ్రామం నుంచి వచ్చే పిల్లలకు పలకలు,పుస్తకాలు పంపిణీ**



పాల్వంచ, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:

దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాలలో ఎర్రబోరు గ్రామం నుంచి వచ్చే విద్యార్థులకు మంగళవారం పలకలు,నోటు పుస్తకాలు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించబడింది.ఎర్రబోరు గ్రామం నుండి వచ్చే 25 మంది విద్యార్థులు పలకలు,నోటు పుస్తకాలు,పెన్సిల్లు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంగా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల సహకారంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.పంపిణీ కార్యక్రమంలో దంతెలబోర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మరియు ఉపసర్పంచ్ తటుకుల మల్లికార్జున్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు పలకలు,పుస్తకాలు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ కొండ్రు ప్రసాద్,గ్రామ అభివృద్ధికి విద్యా వైద్య సౌకర్యాలు అత్యవసరమని,ఈ దిశగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు.అవసరమైన విషయాల్లో తన వంతు సహకారం అందజేస్తానని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్,ఇతరులు పాల్గొన్నారు.




# భావితరాలను దృష్టిలో పెట్టుకొని మధిర అభివృద్ధి

**- సమస్యల పరిష్కారం కోసం "భట్టి" పటిష్ట ప్రణాళికలు**

**- విలేకరుల సమావేశంలో**

**కొండబాల, రాయల, వాసిరెడ్డి**

మధిర ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



భావితరాలను దృష్టిలో పెట్టుకొని మధిర పట్టణాన్ని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, తెదేపా రాష్ట్ర నాయకులు డా.వాసిరెడ్డి రామనాథం తెలిపారు. గురువారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మధిర చరిత్రను ఈ ప్రాంత విశిష్టతను భావితరాలకు అందించడంతోపాటు ఈ ప్రాంత అభివృద్ధికి తొలిసారి 2009 లో శాసనసభ్యులుగా ఎన్నికైనటువంటి ప్రస్తుతడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివృద్ధి కోసం పాటుపడ్డారని అన్నారు. మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మధిరను పట్టణీకరణ దిశగా అడుగులు వేయించేందుకు నగర పంచాయతీగా మార్పు చేసి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి అనేది నామమాత్రమే అని అన్నారు. మధిర అభివృద్ధి లక్ష్యంగా సుదీర్ఘమైన ప్రణాళిక కలిగిన భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాతమధిరలో అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే సుమారు రూ.600 కో నిధులతో భూమి పూజలు చేయడం జరిగిందని అన్నారు. మధిర పట్టణాన్ని మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు భవిష్యత్తులో మరిన్ని నిధులను మంజూరు కు కృషి జరుగుతుందన్నారు. మౌలికంగా అభివృద్ధి చేయడం తో పాటు విద్య ఉపాధి రంగాల కు సంబంధించి కూడా ప్రత్యేక దృష్టి సారించి నాలెడ్జ్ హబ్ లను, ఐటి హబ్ లను ఏర్పాటుచేసి ఈ ప్రాంత యువతకు మెరుగైన విద్య ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలపై అభివృద్ధి కమిటీ సిఫారసులతో ప్రత్యేక కార్యకరణకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణీకరణ కు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా మధిర పట్టణాన్ని మరింత సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే రీతిలో అభివృద్ధికి కృషి చేయడం జరుగుతున్నది అన్నారు. ఎన్నికల తర్వాత రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన అందరికీ భాగస్వామ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. అలాగే మధిర అభివృద్ధి కి సంబంధించి కూడా అఖిలపక్ష రాజకీయ పార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో సూచనలను సలహాలను సేకరించి ఈ ప్రాంత అభివృద్ధికి నిధుల కేటాయింపుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తెలిపారు. లోకల్ బాడీ ఎలక్షన్స్ లలో అధికార పార్టీకి సంబంధించి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం ద్వారా మరింత శరవేగంగా పనుల నిర్వహణకు కొత్త అభివృద్ధి పథకాల రూపకల్పనకు వాటిని త్వరితగతినపూర్తి చేసేందుకు సానుకూల పరిస్థితులు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ కలిసి పోటీ చేస్తున్నాయని, ఈ కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలు మధిర అభివృద్ధికి మద్దతుగా నిలవాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా సూరంశెట్టి కిషోర్ ముఖ్య నాయకులు దేవిశెట్టి రంగా తలుపుల వెంకటేశ్వర్లు కోనదని కుమార్ దోర్నాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# తిరుగులేని శక్తిగా కేకే శ్రీను

- త్రిమూర్తుల కలయికతో మారుతున్న సమీకరణాలు
- రామకృష్ణుడి రాక, తంగేళ్ల చాణిక్యతతో పెరిగిన బలం
- డివిజన్ మొత్తం ఒకే తాటిపై
- ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ తరఫున 25వ డివిజన్ అభ్యర్థిగా హస్తం గుర్తుపై పోటీ చేస్తున్న కేకే శ్రీను రోజురోజుకీ తన బలాన్ని పెంచుకుంటూ డివిజన్లో తిరుగులేని నాయకుడిగా ఎదుగుతున్నాడు. అభ్యర్థుల తరపున మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. దింతో ఎన్నికల వేళా కార్యకర్తల్లో నూతనోత్సాహం పుంజుకుంది. కేకే వ్యూహ రచనలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన రామకృష్ణ, తన వర్గం మొత్తం కేకే గెలుపు కోసం అనునిత్యం కష్టపడడం అనుకూలించే విషయమని డివిజన్ ప్రజలు చర్చించుకుంటున్నారు. వీరికి తోడుగా ఆ ప్రాంత మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ కేకేతో జతకట్టి తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని కేకే అభిమానులు పేర్కొంటున్నారు. రామకృష్ణుడు మరియు లక్ష్మణ్ వీరిద్దరి చేరికతో కేకే డివిజన్లో తిరుగులేని నాయకుడిగా ఎదగడం ఆ ప్రాంత ప్రజలని ఆనందాశ్చర్యాలకు గురిచేస్తుంది. రామకృష్ణ రాజకీయ చాణక్యత మరియు తంగేడు లక్ష్మణ్ అనుభవం కేకే కు కలిసి వచ్చి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్నడు చూడని అఖండ విజయాన్ని సాధించడం లాంచనమే అని కనిపిస్తుంది. ఇదిలా ఉండగా అదే డివిజన్లో ఇతర పార్టీ నుంచి పోటీ చేసే ఒక అభ్యర్థి కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన మీ అంతు చూస్తానని, నేను అధికారంలోకి వచ్చాక మీ పింఛన్లు రద్దు చేస్తానని బెదిరింపులు పాల్పడుతూ ఉన్నాడని డివిజన్లో ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై కేకే శ్రీను మాట్లాడుతూ... కాంగ్రెస్ కార్యకర్తలు అంటే తన కుటుంబ సభ్యులతో సమానమని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే న్యాయపరంగా ఎదుర్కొనేందుకు తమ నాయకులు పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. బెదిరింపులకు పాల్పడే సదరు నాయకుడు తాను గెలవను అని నిర్ణయించుకున్నాకే ఇటువంటి దుస్సహాసలకు పాల్పడుతున్నాడని అంతేకాకుండా తనకు బలం లేదని గ్రహించి కొత్తగూడెం నియోజకవర్గం లో వివిధ ప్రాంతాల నుండి నాయకులని తీసుకొచ్చి ఇక్కడ ప్రచారం చేయించుకుంటున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా 25 వ డివిజన్ ఓటర్లు బెదిరింపులకు భయపడకుండా స్వేచ్ఛగా బయటకు వచ్చి తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకొని డివిజన్ అభివృద్ధికి పాటుపడాల్సిందిగా కేకే శ్రీను అభ్యర్థించారు.

## విద్యావంతుడైన మగులూరి శివరామకృష్ణకే మా ఓటు...

**పాల్వంచ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ డివిజన్ నుండి సిపిఐ టిడిపి పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థి మగులూరు శివరామకృష్ణకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోంది. విద్యారంగంలో సేవలు అందిస్తూ ప్రజలకు చేరువైన ఆయన,డివిజన్ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.స్థానికంగా విస్తృతంగా ప్రజలను కలుస్తూ మద్దతు కోరుతున్న ఆయనకు విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పై కాలనీల్లో తాగునీటి సరఫరా అనియమితంగా ఉండటం,అంతర్గత రహదారులు దెబ్బతిని మరమ్మతులు అవసరం కావడం,డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం,వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాత్రివేళల్లో ఇబ్బందులు,చెత్త సేకరణ నిరంతరంగా జరగకపోవడంఈ సమస్యల పరిష్కారానికి విద్యావంతుడైన,విద్యావేత్త మాగులూరి శివరామకృష్ణ నే మా సమస్యలు పురస్కరించడానికి దోహదపడతారని ప్రజలు తనకె పట్టం కట్టనున్నట్టుగా స్థానికులు తెలుపుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

- ఓట్లు అడిగే హక్కు మాకు మాత్రమే ఉంది...
- బిఆర్ఎస్ సొల్లు పురాణాన్ని నమ్మవద్దు..
- సిపిఎం పోటీ చేస్తున్న స్థానాలను గెలిపించుకుంటాం
- సుజాతనగర్ కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొంగులేటి..



**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం సుజాతనగర్ మండలంలో ఉన్న 20,21,22,23 వ డివిజన్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపును కాంక్షి స్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లోని 60 డివిజన్లో అభివృద్ధి చెందాలంటే అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు రూపొందించాలన్న వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేసేది కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అధికారంలో లేని టిఆర్ఎస్ పార్టీ చెప్పే సొల్లు పురానాన్ని నమ్మి ప్రజలందరూ మోసపోవద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందు నెంబర్ రాజ్యం ఏర్పడిన నాటినుండి ప్రజలకు గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, పండించిన పంటకు బోనస్, అందించిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా పంపిణీ చేయలేదని కానీ ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు మొదటి విడతలో భద్రాద్రి జిల్లాకు 3500 మంజూరు అయినాయని ఇంకా రెండు, మూడో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సిపిఎం పార్టీ పోటీ చేస్తున్న రెండు డివిజన్లో అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత తమదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులు 21 డివిజన్ అభ్యర్థి చింతలపూడి శ్రావణి, 21 డివిజన్ అభ్యర్థి బానోత్ కోటేష్, 22 వ డివిజన్ అభ్యర్థి లింగం పుష్పవతి, 23వ డివిజన్ అభ్యర్థి బానోత్ అనిత లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతలపూడి శేఖర్, పిచ్చిరెడ్డి, రామనాథం, సిపిఎం నాయకులు చింతలపూడి సాయికుమార్, మెచ్చ నాగేశ్వరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాదరణ అందుకుంటున్న "గణేష్"...

- గెలుపు దిశగా సిపిఐ అభ్యర్థి విస్తృత ప్రచారం
- రాజకీయ అనుభవం, సేవా కార్యక్రమాలు

కలిసొచ్చే అవకాశం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

సిపిఐ బలపరిచిన అభ్యర్థి మూడు గణేష్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 21 డివిజన్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం డివిజన్లోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే ప్రజా సంక్షేమ కార్యక్రమాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గతంలో తాను ఎంపీటీసీగా పని చేసినప్పుడు దాదాపు 20 కోట్లు నిధులతో డ్రైనేజీలు, సి సి రోడ్డులు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి గ్రామ ప్రజల మంచినీటి సమస్య పరిష్కరించేందుకు పైప్లైన్ నిర్మాణం చేపట్టడమే కాకుండా సొంత ఖర్చులతో హ్యాండ్ బోర్లు వేయించినట్లు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా తనకు అవకాశం ఇస్తే తన శక్తి వంచన లేకుండా కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం ప్రాంతాల అభివృద్ధికై కృషి చేస్తానని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే సిపిఐ పార్టీతోనే సాధ్యం ఆడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిస్వార్థ రాజకీయంతో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే యువకుడు రాజకీయం అనుభవం ఉన్న సిపిఐ అభ్యర్థి మూడ్ గణేష్ కు గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయంటూ గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



# మిరియాల అనూష గెలుపు ఖాయం...

- కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి...
- ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం...
- ప్రచారంలో మంత్రి పొంగులేటి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ మద్దతుతో.. కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిచిన 13వ డివిజన్ అభ్యర్థి మిర్యాల అనుష గెలుపు ఖాయమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనూష పయనం గెలుపు దిశగా సాగుతోందని ప్రస్తుతం జరుగుతున్న ప్రచార జోరు కళ్ళకు కట్టినట్లు కనబడుతోంది. స్వయానా మంత్రి పాల్గొని ప్రచార నిర్వహించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నేలకొంది. ప్రజలు అధిక సంఖ్యలో మంత్రికి స్వాగతం పలికి కాంగ్రెస్ వైపే తమ మద్దతు అంటూ నినాదాలు చేశారు. అతి చిన్న వయసులో రాజకీయాల్లోకి అడుగుపెట్టి పార్టీ మద్దతు బరిలో నిలవడం ఆషామాషీ కాదని విద్యావంతురాలైన అనూషను గెలిపించుకొని డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరుతుందని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. అభ్యర్థి మిరియాల అనూష మాట్లాడుతూ... తన కుటుంబాన్ని నమ్మి టికెట్ కేటాయించినందుకు జిల్లా అధ్యక్షురాలతో పాటు మంత్రులకు, ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గెలిచిన తర్వాత 13వ విషయంలో భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించగలరని తెలిపారు.

# నాటి జిల్లా ఫలితాలే రాష్ట్ర చరిత్రను మార్చేశాయి...

**- ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తాం**

**- సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల రోడ్ షోలో మంత్రి పొంగులేటి...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఫలితాలు రాష్ట్ర చరిత్రనే మార్చేశాయని, రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ లలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిస్తామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జోష్యం చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోగురువారంమాధురి ఫంక్షన్ హాల్ నుండి ఆర్టీసీ రింగ్ రోడ్డు వరకు కోలాటం నృత్యాలు, మహిళలు నెత్తిమీద బిందెలతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీతో కథం తొక్కారు. ర్యాలీలో అగ్రభాగాన మంత్రి పొంగులేటి, ఐడిసి చైర్మన్ విజయ్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు వాహనంపై ప్రజలకు అభివాదం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రింగ్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవాడి సంక్షేమం కొరకు పట్టించుకున్న దాఖలాలు లేవని, రెండేళ్ల ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇల్లు ఇచ్చి నిరుపేదలను ఆదుకున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు ఇచ్చామని, మరల రెండో విడత ఏప్రిల్ నుంచి పేదలకు ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో 15 ఏళ్ల కాలంలో మోలిక సదుపాయాలు కల్పించడంలో నాటి ఎమ్మెల్యే సండ్ర విఫలమయ్యారని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం పదిహేను కోట్లు మంజూరు చేయించుకున్నారని, త్వరలో మరో 25 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయటానికి సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగరేణి పక్కనఉన్నటువంటి కాలనీలో బాంబ్ బ్లాస్టింగ్ల వల్ల దెబ్బతిన్న కుటుంబాల వారికి సింగరేణి సహకారంతో వారికి అందరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. నాటి ఎన్టీఆర్ కాలువ సింగరేణి సహకారంతో పూడ్పించి నిరుపేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని కాంగ్రెస్ తెలుగుదేశం జనసేన పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్న 23 వార్డు అభ్యర్థుల పేర్లను మంత్రి పొంగులేటి చదివి వినిపించి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిచించాలని మున్సిపాలిటీలోని ఓటర్లను మంత్రి పొంగులేటి కోరారు. అభివృద్ధి చేశాము ఓట్లు వేయండి అంటూ పగటి కలల కంటున్న మాజీ ఎమ్మెల్యే సండ్రను 15. వేళ్ళలో అభివృద్ధి చేస్తే ఎన్నికల్లో ఎందుకు ఓడించారు అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద సవాల్ విసిరారు. శిలాఫలకాలు, మొండి గోడలతో, దర్శనమిస్తున్నాయి ఇదేనా వారి అభివృద్ధి అంటే, 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు, తాము రెండేళ్లలో నియోజకవర్గంలో నిరు పేదలకు 4500 రేషన్ కార్డులను, 3500 ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా ఎన్నో పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే అన్నారు. 15 ఏళ్లలో చేయలేని అభివృద్ధి ఇప్పుడు వచ్చి ఏమి చేస్తాడని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ప్రశ్నించారు. ఇందిరమ్మ పాలనలో అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రజలను కోరారు. ప్రజా ప్రభుత్వంలో నేడు ప్రతి కుటుంబానికి రెండు, మూడు ప్రభుత్వ పథకాలు చొప్పున అందించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాద్రావు, మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యం....

**- 8వ డివిజన్ కార్పొరేటర్ సంధ్యను**

**గెలిపించాలని: కంపెల్లి కనకేశ్**





**పాల్వంచ, ఫిబ్రవరి 05,ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ 8వ డివిజన్ నుంచి తన సతీమణి సంధ్యను కార్పొరేటర్ అభ్యర్థిగా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ప్రజా సేవలో కొనసాగుతున్న తమ కుటుంబానికి మద్దతు ఇవ్వాలని ఆయన స్థానిక ప్రజలను కోరుతున్నారు. కంపల్లి కన్సెషన్ తేనే ప్రజాసేవ ప్రజాసేవ అంటేనే కంపల్లి కరోనా మహమారి సమయంలో ఏ విధమైనటువంటి సేవలు అందించారో తెలుసు, రాష్ట్రంలో అన్నం పెట్టే రైతుకు సకాలంలో యురియా అందించని సమయంలో కూడా తను రైతుల పట్ల చేసినటువంటి సేవలు వెలకట్టలేనివి, కంపల్లి కనకేష్ మాట్లాడుతూ నా భార్య అయినటువంటి పందెను 8వ డివిజన్ నుంచి ఎలక్షన్ బరిలో నిలబెట్టడం జరిగింది. కార్పొరేషన్ ఎలక్షన్ లో ఉన్న భార్య అయినటువంటి సందెను అఖండ మెజారిటీతో గెలిపించి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పిస్తారని కోరుకుంటున్నాను.

# మీకు అండగా మేమంతా ఉన్నాం..

**- "కూరపాటి" ప్రచారంలో భరోసా కల్పిస్తున్న ఓటర్లు**

**- ఇంటింటి ప్రచారంతో సరికొత్త జోరు**



**కొత్తగూడెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మీకు అండగా మేమంతా ఉన్నాం... మా ఓట్లన్నీ మీకే అంటూ 14 డివిజన్ సిపిఐ అభ్యర్థి కూరపాటి సుధాకర్ రాజుకు ఓటర్లు అభయమిస్తున్నారు. గురువారం 14 వ డివిజన్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీగా ఉన్న సమయంలో ఆయన భార్య విజయలక్ష్మి ్మ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు గుర్తుంచుకొని ఆ కృతజ్ఞత భావంతో కూరపాటిని గెలిపించేందుకు ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి ఇంటికి తిరుగుతూ తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అండదండలతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఓటర్లు మరోసారి తమ కుటుంబానికి అవకాశం కల్పించాలని అభివృద్ధికి కేరాఫ్ గా కూరపాటి కుటుంబం ఎల్లప్పుడూ నిలుస్తుంది అని అన్నారు. తమ స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే తనకు ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నారు.

# "ఆకాంక్ష" గెలుపును ఎవరు ఆపలేరు...

**- 11వ డివిజన్ లో విస్తృతంగా సిపిఐ ప్రచారం...**

**- ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రజెండాకు జనం నీరాజనం...**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



అరచేతులను అడ్డుపెట్టి సూర్యుని ఏ విధంగా ఆపలేరు అదేవిధంగా 11వ డివిజన్లో అభ్యర్థి ఆకాంక్ష గెలుపును కూడా ఆపలేరంటూ సిపిఐ నాయకులు స్పష్టం చేస్తున్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి పడాల ఆకాంక్షకు జనం నీరాజనం పలుకుతున్నారు. సిపిఐ పార్టీ బీఫామ్ తో బరిలో నిలిచిన ఆమె తన తండ్రి పడాల భవాని అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలని లక్ష ్యంతో చిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేశారు. విద్యావంతురాలైన ఆకాంక్షను గెలిపించుకుంటే తమ డివిజన్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఎమ్మెల్యే అండదండలతో పాటు ప్రజల ఆశీర్వాదం కూడా తోడుగా ఉండడంతో ఆకాంక్ష గెలుపు నల్లేరుపై నడికే అని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఈ సందర్భంగా ఆకాంక్ష మాట్లాడుతూ.. నేను మీ ఇంటి బిడ్డను... నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారని నమ్ముతున్నాను. నేను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను మీ ప్రతి సమస్యను పరిష్కరిస్తాను డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాను. చదువులు చదివిన తనకు రాజకీయంపై పూర్తి అవగాహన ఉందని ప్రజలంతా ఓట్లతో ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నారు.

# 25వ డివిజన్ లో కారు జోరు...

**- నేను మీ వాడిని... ఆశీర్వదించండి**

**- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న వేముల ప్రసాద్ బాబు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



మీకు నిస్వార్థంగా సేవ చేయడానికి మరల మీ ముందుకు వచ్చాను.. కార్పొరేషన్ ఎన్నికల్లో మీ ఓట్ల ద్వారా ఆశీర్వదించి నన్ను గెలిపించాలని 25వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రసాద్ బాబు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం 25వ వార్డులో ఓటర్లను కలుసుకొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. నిస్వార్థంగా సేవ చేయడమే లక్ష ్యంగా ఎవరికి వివాహాన్ని కలగకుండా ప్రతి ఒక్కరిని ప్రేమించే గొప్ప మనసున్న తనకు అవకాశం కల్పించాలని, తాను కౌన్సిలర్ గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మరింత ముందుకు దూసుకుపోతున్నారు. అభివృద్ధి చేసిన తనకు మరొక అవకాశం కల్పిస్తాయి కార్పొరేషన్ లోనే ఉత్తమ డివిషన్ గా నిలబెట్టేందుకు శక్తివంచ లేకుండా కృషి చేస్తానని వేడుకుంటున్నారు.

# అభ్యర్థులు గెలుపు కోసం ఎమ్మెల్యే ఐడీసీ చైర్మన్ ప్రచారం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



ఈనెల 11వ తారీఖున జరుగుతున్న సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన, పార్టీలు బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ఐటీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందులు గురువారం 2 3 6 7 వార్డులలో విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ తెలుగుదేశం జనసేన పార్టీలు బలపర్చిన రెండో వార్డు అభ్యర్థి నాయుడు రాధిక, మూడో వార్డు అభ్యర్థి బొంతు సుమలత, ఆరో వార్డు అభ్యర్థి తోట సుజలా రాణి, ఏడో వార్డు అభ్యర్థి మహమ్మద్ నసీమా గెలుపు కోసం పైవార్డులలో రాష్ట్రఐడీసీ చైర్మన్ విజయబాబు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందులు అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి వార్డులు అభివృద్ధి కి దోహదపడాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాది చెన్నారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న చల్లా రాజేష్

**అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 05:** కళ్యాణపురం గ్రామంలో ఇటీవల క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ రబియా అనే నిరుపేద మృతి చెందినది. నిరుపేద కుటుంబం కావటంతో మృతురాలి కుటుంబసభ్యులకు కళ్యాణపురం పంచాయతీ ఉప సర్పంచ్ చల్ల రాజేష్ వారి నివాసానికి వెళ్లి 2000 నగదు 25 కేజీల బియ్యం వితరణ గా ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల లక్ష్మణ్ రావు, బాబురావు, రాజు, రాజేష్, బద్రి, గౌతమ్, శశి, పిట్ట. చంటి తదితరులు పాల్గొన్నారు.



## చౌక దుకాణాలను తనిఖీ చేసిన సౌరబ్ శర్మ ఐఏఎస్

**అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 05;**

మండల పరిధిలోనీ పాములపల్లి, మిట్టగూడెం, జగ్గారం, అశ్వాపురం చౌక దుకాణాలను, మండల కేంద్రంలో ఎం ఎల్ ఎస్ పాయింట్ ను అసిస్టెంట్ కలెక్టర్, తహశీల్దార్ సౌరబ్ శర్మ ఐ ఏ ఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రజలతో రేషన్ తీసుకుంటున్న ప్రక్రియ గూర్చి అడిగి తెలుసుకున్నారు. రేషన్ లబ్ధిదారులకు నిర్వాహకులు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. మిట్టగూడెం లో హై స్కూల్ ను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్



ఆకారపు మణిధర్, చౌక దుకాణాల నిర్వాహకులు కొడాలి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వరుని కళ్యాణ మహోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05:**

ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి పురస్కరించుకుని శ్రీ నీలకంఠేశ్వరుని కళ్యాణ మహోత్సవం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవస్థానం ఆలయ నిర్వహణ అధికారి ఎన్ శేషయ్య కోరారు. ఆయన గురువారం మణుగూరులో శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం ఆవరణలో వాల్ పోస్టర్లు, పాంప్లెట్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 16 వరకు మహాశివరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి, దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు



స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహశీల్దార్ కారం రామారావు, శ్రీవిద్య విద్యా సంస్థల డైరెక్టర్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మల్లిడి లాలయ్య, మల్లిడి భాస్కర్, ఆలయ సిబ్బంది శ్రీనివాస రాజు, శ్రీను, ఆలయ అర్చకులు, మాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులకు సామాగ్రి పంపిణీ

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:**

మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు పని సామాగ్రిని గురువారం గ్రామ సర్పంచ్ మద్దెల సమ్మయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కార్మికులు సురక్షితంగా, సమర్థవంతంగా పని చేయాలనే ఉద్దేశంతో పనికి అవసరమైన సామాగ్రిని అందించామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన



అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్యాణి, ఉప సర్పంచ్ రవీందర్, గ్రామపంచాయతీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప ప్రసాదం మహాప్రసాదం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05 :**

శ్రీ అయ్యప్పస్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం పర్వదినం సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రతి నెల వివిధ పీఠాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వామి పీఠం ఎదురుగా మండలంలోని పీఠం గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా అశ్వాపురం మండలంలోని అరిఫా అండ్ రోష్ని వృథాశ్రమంలో కూడా అయ్యప్పస్వామి పీఠం గురుస్వాముల ఆధ్వర్యంలో 30 మంది వృద్దులకు అన్నదానం చేశారు. మణుగూరు మండలంలోని సహకారంతో ప్రతి నెలలో వచ్చే అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజున వివిధ పీఠాల్లో, వృథాశ్రమాల్లో మహా అన్నదానం చేయడం జరుగుతుందని గురుస్వాములు తెలిపారు. తొలుత



అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్పస్వామి వారి మహా ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిడివోను సన్మానించిన సర్పంచులు

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5:**

ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన కంటిపూడి వెంకటేశ్వరరావును గురువారం నూతన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట గ్రామ సర్పంచ్ శివశంకర్, ఉపసర్పంచ్ ఆరె శ్రవంతి, దుగ్నేపల్లి గ్రామ సర్పంచ్ గుండాపు కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ సందీప్ రాజ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పోకల కేశవార్జున్, కొండేరు కృష్ణమూర్తి, నవీన్ తదితరులు పాల్గొని నూతన ఎంపిడివోకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటిపూడి వెంకటేశ్వరరావు గతంలో



మండల పంచాయతీ అధికారిగా ప్రజా సమస్యలను పరిష్కరించి సేవలను అందించారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అనుభవం కలిగిన అధికారి మండల ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయం అని కొనియాడారు. మండల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపిడివో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో, అధికారులతో కలిసి స్థానిక ప్రజల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.




## బాల్య వివాహ రహిత ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

**అశ్వాపురం, ప్రభాతవార్త పిబ్రవరి 05:**




యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల మీద అవగాహన కోసం బాల్య వివాహ రహిత ప్రచార రథాన్ని గురువారం అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి దానికి సహకరించిన వారికి అందరికీ కూడా ఒకే రకమైన చట్టం అమలవుతుందని దీనికి లక్ష రూపాయల వరకు జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని, చట్టాలు చెబుతున్నాయన్నారు. బాల్య వివాహాల మీద అవగాహన కల్పించడం కోసం ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన హార్మోన్స్ డెవలప్ కాకపోవడం వలన పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడతారని, వారికి రక్తహీనత లోపాలు వస్తాయని మరియు శరీర సంబంధమైన వ్యాధులు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది కనుక ఆడపిల్లలకి త్వరగా పెళ్లిళ్లు చేయొద్దని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఆడపిల్లకి 21 సంవత్సరంలోపు మగ వ్యక్తికి పెళ్లిళ్లు చేయడం నేరమని చట్టపరిధిలోకి వస్తారని అలాగే ఆడపిల్లలకి భవిష్యత్తు పరంగా అభివృద్ధి చెందడం ఉండదని చదువులకు దూరం అవుతారని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేసి వాళ్ళ జీవితం అనర్థాలకు గురి చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుడిసి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మోనిక, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భూసార పరీక్షలపై ప్రయోగాత్మక అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి05 :**



మణుగూరు మండలంలోని లంక మల్లారం గ్రామంలో గల తెలంగాణ గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల అండ్ పాఠశాల నందు మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి తాతారావు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు భూసార పరీక్షల పై ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే భూసార పరీక్షలలో భాగంగా కళాశాల, పాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాలను సేకరించే విధానం, వాటిని ప్రయోగశాలకు తరలించే విధానాన్ని గూర్చి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. భూసార పరీక్షలు చేయించడం వలన నేలలో ఉన్న పోషకాల శాతం లభ్యత, పోషక లోపాల గురించి పూర్తిగా అవగాహన చేసుకోవచ్చుని, పోషక లోపాల సవరణలు కూడా క్లుప్తంగా తెలుసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు, ఏఈఓ హారిక, ఎం మాధవి , కె కే అరుణ, ఏ షబానా, టీ సింధుజ, పి నరసమ్మ ఉపాధ్యాయుల బృందం కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిపై సస్పెన్షన్ వేటు.!

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 05(ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్త వెంకన్న (పాల వెంకన్న)ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు గురువారం మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు వెంకన్న పాల్పడుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ పాలేరు ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ఆదేశాలనుసారం పార్టీ నుండి బహిష్కరించినట్టు వీరన్న స్పష్టం చేశారు. ఇకమీదట పార్టీకి వెంకన్నకు ఎటువంటి సంబంధం ఉండదని వీరన్న తెలియజేశారు.!!!!!!! .. బిఆర్ఎస్ దళిత వార్డు నెంబర్ పై దాడి చేశాడని స్థానిక స్టేషన్లో ఫిర్యాదు.! !!!!!!!హస్నాబాద్ గ్రామానికి చెందిన మూడోవ వార్డు సభ్యులు మాగి వెంకన్న పై కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ మరియు 7వ వార్డు సభ్యులు పాల వెంకన్న,(కొత్త వెంకన్న)నలపై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని మాగి వెంకన్న తెలిపారు. గ్రామంలో సోషల్ ఆడిట్లో జరిగిన అవకతవకలపై కొందరు పత్రికా మిత్రులు వార్తలను ప్రచురించడంపై వారి జీర్ణించుకోలేక నీ ద్వారానే పత్రిక వారికి సమాచారం వెళ్లిందంటూ, నాపై దాడి చేశారని వెంకన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందుకే గ్రామ నాయకులతో కలిసి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు. విచారణ జరిపి తక్షణమే దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి05:**



పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం మణుగూరు మండలం లోని గని బోయిన గుంపులో శ్రీ సమ్మక్క తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల సురేష్, యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి, గుర్రం సృజన్ జగడి ప్రసాద్, రావులపల్లి వెంకటేశ్వర్లు, జగడి వెంకటయ్య, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 05:**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజరలో రియాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ బాల్య వివాహాల మీద అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నెల్లిపాక బంజర పంచాయతీ సర్పంచ్ మంద్రు వెంకట రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో చదివే విద్యార్థిని,విద్యార్థులు బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బాలికలు 18 సంవత్సరాలు వచ్చే వరకు బాలురు 21 సంవత్సరాలు వచ్చే వరకు ఎవరు కూడా వివాహాలు చేసుకోవద్దని తెలియజేశారు. విద్యార్థులందరూ చదువు మీదే దృష్టి పెట్టాలని ఎటువంటి అపోహలకు గురికావద్దని ఏదైనా సమస్య వచ్చినప్పుడు 1098 నంబర్ కు కాల్ చేయాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమరపురి మహేశ్వర రావు వార్డు సభ్యులు బిట్రా నర్సింహా రావు,సావిత్రి, పగిళ్ల సంధ్య,మద్దిపాటి తులసి, ఉపాధ్యాయులు రాంబాబు శంకర్, శ్రీనివాసరావు ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు యజమాని నిరక్ష్యంతో మిర్చి రైతుకు తీవ్ర నష్టం.

**మిల్లు నుండి వచ్చే డస్టును నియంత్రించుకోమని పలుమార్లు చెప్పిన వినని మిల్లు యజమాని.**

**కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధిత రైతు మేకపోతుల శ్రీను...**

**పంటను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి,పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ.**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 05(ప్రభాత వార్త)**

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం చేయాలంటే ప్రతి రైతుకు!!!మనిషికీ కత్తిమీద సాములా మారింది. ఎంతో పెట్టుబడితో తీవ్రంగా శ్రమించిన చివరికి పంట చేతికి అందుతుంది అన్న నమ్మకం కూడా రైతులు కోల్పోతున్న పరిస్థితుల్లో, ఆరుకాలం కష్టపడి అదిక వడ్డీలతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి చివరికి పంట చేతికొచ్చే సమయంలో తీవ్రంగా నష్టపోయాడు ఓ యువ



రైతు.చివరికి చేసేది ఏమి లేక కలెక్టర్ కార్యాలయంలో పంట నష్టానికి కారకులపై చర్యలు తీసుకోని, నష్ట పరిహారం చెల్లించాలని కోరాడు. బాధితుడు మేకపోతుల శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంలో!!! ఓ యువ రైతు ఒక ఎకరం ఇరవై గుంటలు మిర్చి తోటను సాగు చేశాడు. పెట్టుబడికి పైసలు ఇబ్బందిగా ఉండడంతో సుమారు నాలుగు లక్షల రూపాయల పై చిలుకు అధిక వడ్డీలకు తెచ్చి పెట్టుబడి పెట్టీ ఎంతో శ్రమించి మిర్చి తోటను సాగు చేయగా, తీరా అది చేతికొచ్చే సమయానికి ఓ రైస్ మిల్లు యజమాని నిరక్ష్యానికి ఆ పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంట వేసే సమయంలోనే గ్రామానికి చెందిన శ్రీ రామ బిన్ని రైస్ మిల్ యజమానికి రైస్ మిల్లు నుండి వచ్చే డస్టును నియంత్రించుకోమని పలుమార్లు చెప్పిన వినని మిల్లు యజమాని మాటను చెవిన పెట్టకుండా నిరక్ష ్యంగా వ్యవహరించి కావాలనే చేతికొచ్చిన మిర్చి పంటను నష్టపరిచే విధంగా వ్యవహరించాడని రైతు మేకపోతుల శ్రీను వివరించాడు. విసుగు చెందిన రైతు గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి విన్నవించిన ఫలితం లేకపోవడంతో ఆ యువ రైతు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా గురువారం మండల అగ్రికల్చర్ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ మిర్చి పంటను సందర్శించారని, రైస్ మిల్లుల నుండి వెలువడే దుమ్ము, పంటలపై పడటం వల్ల, ముఖ్యంగా ఆకులపై దుమ్ము చేరి, కిరణజన్య సంయోగక్రియ (శ్వాసక్రియ) కు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల పూత, పిందెలు రాలి పంట దిగుబడి తగ్గి, రైతులకు నష్టం వాటిల్లుతుంది. ప్రస్తుతం శ్రీను మిరప తోట పరిస్థితి కూడా మిల్లు నుండి వెలువడే దుమ్ము ఆకులపై పడటం వల్ల నష్టం జరిగిందని వారు తెలిపారు.తప్పకుండా తగిన నష్టపరహారం అందే విధంగా కృషి చేస్తామని అధికారులు తెలిపినట్టు రైతు మేకపోతుల శ్రీను తెలిపారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

***కారేపల్లి: ఫిబ్రవరి 5 ప్రభాతవార్త***

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని రావోజీ తండా సర్పంచ్ బి. బాలు నాయక్ అన్నారు. సింగరేణి మండలం రావోజీ తండ గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి లెవెల్ మానటరింగ్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ సెంటర్ నుండి, ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, వారు చెప్పిన విధంగా సలహాలను పాటిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్ బిందు శ్రీ, కృష్ణవేణి, ఆశా కార్యకర్త సుజాత, తల్లులు, గర్భిణీలు, పాల్గొన్నారు.



## ముచ్చర్ల పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మంచినీటి బోరుకు ప్లాట్ ఫామ్ ఏర్పాటు

**కామేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మంచినీటి బోరుకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యం లో గురువారం ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేశారు.సమస్యను తెలియజేసిన వెంటనే సర్పంచ్ స్పందించి బోరు వద్ద ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్క రించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక డంపులపై దాడులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు...

**150 ట్రిప్పుల ఇసుకను జప్తు చేసి శుక్రవారం బహిరంగ వేలం వెయ్యనున్నట్టు ప్రకటన.**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 05(ప్రభాత వార్త)**



మండల పరిధిలోని ముజాహిత్పురం పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక దొంపులు ఉన్నాయని బుధవారం రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. సోలీపురం రెవెన్యూ గ్రామం ముజాహిత్పురం పరిధిలోని ప్రైవేటు భూములలో నిల్వ ఉంచిన మూడు డంపుల అక్రమ ఇసుక సుమారు 150 ట్రిప్పులు ఉంటుందని, దాడులు నిర్వహించి ఇసుక డంపులను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తాహసిల్దార్ లూథర్ విల్సన్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. స్వాధీన పరుచుకున్న ఇసుక డంపులను శుక్రవారం ఉదయం 11:30 నిమిషాలకు తాహసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వ నిర్ణయించే మద్దతు ధరపై వేలం పాట ద్వారా దక్కించుకోవాలని వారు తెలిపారు. ఇసుక వేలంలో పాల్గొనేవారు సమయపాలన పాటించి వేలం ప్రారంభం ముందే రావలసిందిగా తెలియజేసినారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టు లాలియా మృతి

**కామేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో మాజీ సొసైటీ డైరెక్టర్ బట్టు పెంటియా తండ్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టు లాలియా (75) మృతి చెందారు. అనారోగ్య కారణాలతో మృతి చెందారు.లాలియా మృతదేహంపై మాజీ సర్పంచ్ రాంజీ నాయక్, కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్, రాంజీ,మత్రు నాయక్,గుగులోత్ గోపి,చిన్న లక్ష్మణ్,గ్రామస్తులు తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.లాలి య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వారు వ్యక్తం చేశారు.లాలియా మృతి తీరని లో టు అని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు.



## 18వ వార్డులో ప్రచారం నిర్వహించిన తాటి

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గురువారం 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 18వ వార్డు అభ్యర్థి శెట్టిపల్లి రఘురామ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ క్రమంలో తాటి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. అభివ ద్ధి కేవలం బిఆరఎస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పంచాయతీల సమస్యలపై ఎమ్మెల్యేకు మాస్‌లైన్ వినతి

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మండలంలోని పలు పంచాయితీల్లో నెలకొన్న సమస్యలపై సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు గురువారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలుసుకొని వినతిపత్రాలను అందజేశారు.



మండలంలోన కావడి గుండ్ల, కోయరంగాపురం, మొద్దులమడ, దిబ్బగూడెం తదితర గ్రామాల్లో గల సమస్యలపై మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కావిడి గుండ్ల పంచాయతీలో కంట్లం గ్రామంలో నీళ్ల సమస్య ప్రధానంగా ఉందని ఆ గ్రామంలో వాటర్ ట్యాంకు అలాగే చెన్నాపురం నుండి గాండ్లగూడెం వరకు రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు. అలాగే ముద్దులమడ గ్రామం పంచాయతీలో గల ఉడుములబండ, పెద్దమిద్ది, రాళ్లవాగు, మద్య గుంపు గ్రామాలలో గత 40 సంవత్సరాలు నుండి వలస గిరిజనులు పోడు భూములు సాగు చేసుకుని జీవిస్తున్నారు. వీరిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు భూముల నుండి బయటికి వెళ్ళగొట్టాలని ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యేకి తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే జ్ఞాన సంపాదన:హెచఎం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
జ్ఞాన సంపాదనకు పుస్తక పఠనం ఒక్కటే మార్గమని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచఎం హరిత పేర్కొన్నారు. గురువవారం పాఠశాలలో హెచఎం అధ్యక్షతన పుస్తక సమీక్షకుల సమావేశం నిర్వహించారు.



పాఠశాల గ్రంథాలయంలో విద్యార్థులు చదివిన పుస్తకాలపై విద్యార్థి సమీక్షకులు పుస్తక సమీక్షలు చేశారు. స్నేహం, అడవిజంతువుల కథలు, తెనాలి రామకృష్ణ కథలు, పూతరేకులు, అంబేద్కర్ వంటి పుస్తకాలపై విద్యార్థులు తమదైన శైలిలో సమీక్షలు చేశారు. ఈ క్రమంలో హెచఎం మాట్లాడుతూ విద్యార్థులంతా పాఠకుడిని ఆలోచింపచేసేవిధంగా పుస్తక సమీక్షలు చేశారని విద్యార్థి దశలోనే పుస్తక సమీక్షలు చేయడం అభినం!! !!నీయమని అన్నారు. అనంతరం పుస్తక సమీక్షలు చేసిన తహసీన్, వీక్షి త, సంజన, వీరేన్, సాయికౌశిక్, చరణ్ తేజ లకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, భాషోపాధ్యా యులు పుల్లయ్య, రమాదేవి లు పాల్గొన్నారు

## 102,108 వాహనాలు తనిఖీ చేసిన ప్రొగ్రామ్ మేనేజర్

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
వైద్య ఆరోగ్య శాఖలో అత్యవసర సేవలకు వినియోగించే అశ్వారావుపేట మండలంలోని 102, 108 వాహనాలను ప్రోగ్రాం మేనేజర్ నజరుద్దీన్ గురువారం ఆకస్మితిగా తనిఖీ చేశారు. మండలంలో 102 సేవలు ఎలా ఉన్నాయని ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ సురక్షి తంగా ఆసుపత్రికి తీసుకెళ్లడం తీసుకురావడం ఎలా జరుగుతుందని ఆరా తీశారు. అదే విధంగా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. 102 వాహనాల కండిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో 108 పైలెట్ రామకృష్ణ, 102 పైలెట్ కొప్పుల ధర్మరాజు, ఇఎంటి సుహాసిని లను అభినందించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు జిల్లా ఇంచార్జ్ ఇఎంఇ మనోహర్ పాల్గొన్నారు.






## పేటలో మంత్రి పొంగులేటి భారీ రోడ్‌షో

### గత పాలకులపై పొంగులేటి నిప్పులు

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో గురువారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ రోడ్‌షో నిర్వహించి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు. ప్రచార సభలో మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు



కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారన్నారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రూ.21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించు కున్నామన్నారు. అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ.230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్సాహంగా నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

**దమ్మపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో గురువారం ఆశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సిఎం కప్ 2026 క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ క్రీడా పోటీలలో వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్ వంటి విభిన్న క్రీడాంశాలలో క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా ఈ పోటీల్లో కబడ్డీ బాలురు విన్నర్స్ దమ్మపేట, రన్నర్స్ చంద్రుగొండ, కబడ్డీ బాలికలు విన్నర్స్ అశ్వారావుపేట, రన్నర్స్ దమ్మపేట, ఖో ఖో బాలురు విన్నర్స్ దమ్మపేట, రన్నర్స్ అన్నపురెడ్డిపల్లి కాగా ఖో ఖో బాలికలు విన్నర్స్ దమ్మపేట, రన్నర్స్ అశ్వారావుపేట, వాలీబాల్ బాలురు విన్నర్స్ దమ్మపేట, రన్నర్స్ నరసరావుపేట, వాలీబాల్ బాలికలు విన్నర్స్ అశ్వారావుపేట, రన్నర్స్ ములకలపల్లి అదే విధంగా ఫుట్‌బాల్ బాలురు విన్నర్స్ అన్నపురెడ్డిపల్లి,





రన్నర్స్ దమ్మపేట, ఫుట్‌బాల్ బాలికలు విన్నర్స్ అశ్వారావుపేట, రన్నర్స్ అశ్వారావుపేట జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలను ప్రభుత్వం ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ, దమ్మపేట గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి, పార్కలగండి గ్రామ సర్పంచ్ కొమరం సుశీల, మార్కెట్ యార్డ్ చైర్మన్ వాసం రాణి, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్, పంచాయతీ సెక్రటరీలు, పీడీలు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కట్టమైసమ్మ అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం దర్శించుకున్నారు. కట్టమైసమ్మ తల్లి 15వ వార్షికోత్సవ వేడుకల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, నర్సింహం, లక్ష్మీ, నర్సయ్య, కుమారస్వామి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఓటు అడిగే నైతిక హక్కు లేదు....

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోని బి ఆర్ఎస్**

**వైరా మున్సిపాలిటీలో విధ్వంసం సృష్టించారు**

**పేద మధ్యతరగతి వ్యాపారుల పొట్టలు కొట్టి నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నరు...**

**రాందాస్ నాయక్ సూటి ప్రశ్న**

*వైరా టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*



వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, తదితర ముఖ్య నాయకులతో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావు. ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కాపా చంద్రకళ, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిట్టపల్లి కృష్ణవేణి, విజయాన్ని కాంక్షి స్తూ వార్డులలో ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భారీ స్థాయిలో మహిళ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి ఫామ్ హౌస్ కే పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్ ను ప్రజలు తగిన బుద్ధి చెప్పి గద్దె దించారని ప్రజలు కోరుకున్న ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని ఇందిరమ్మ ఇల్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భారం ఎక్కువైనా కానీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తుందని. ఇలాంటి ప్రజా ప్రభుత్వం పై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 200 కోట్ల రూపాయల ఖర్చుతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వైరా రింగ్ రోడ్డు సెంటర్లో రోడ్డు పక్కన చిరు వ్యాపారుల పొట్టలు కొట్టి షాపులను కూల్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని షాపులు కూలగొట్టి వైరా రింగ్ రోడ్డు సెంటర్ ను అధ్వానంగా మార్చిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని ఏ ముఖం పెట్టుకుని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినట్టు ఆధారాలు చూపిస్తే ముక్కు నేలకు రాస్తానని ఆయన బహిరంగ సవాల్ విసిరారు.. అప్పటి ప్రభుత్వంలో ఐటీ శాఖ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ఎన్ని నిధులు మంజూరు చేశారో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ చెప్పాలని ఏ ముఖం పెట్టుకొని మున్సిపల్ ఎన్నికలలో ఓటు అడుగుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలన్న పేద బడుగు బలహీనవర్గాలను అభివృద్ధి చేయాలన్నది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళ సంస్థల చైర్మన్ నాయుడు సత్యనారాయణ. రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు,జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్,పట్టణ అధ్యక్షుడు సీతారాములు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్, . డాక్టర్ కాపా మురళీకృష్ణ, వీరంశెట్టి సీతారాములు, కట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రాజకీయ జీవితమే ఒక ముసుగు జీవితం...

**రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కేసీఆర్ పుణ్యమే25 నెలల్లో అభివృద్ధి శూన్యం..**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..**

**తెలంగాణ ప్రతిష్ట దిగజారిస్తున్న సీఎం రేవంత్..**

**తాత మధుసూదన్ రావు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవితమే ఒక ముసుకు జీవితమని. తెలంగాణ రాష్ట్రంలో మునిసిపాలిటీల అభివృద్ధి కేసీఆర్ పుణ్యమైనని. సీఎం కళ్ళలో కెసిఆర్ రూపమేనని. 25 నెలల్లో కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి సూన్యమైనని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.వైరా మున్సిపల్ ఎన్నికలు భాగంగా గురువారం 20 వార్డు మూడో వార్డులో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత 20వ వార్డు లంబాడి తండాలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. 20,3 వార్డులలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక మునిసిపల్ ఎన్నికల బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని మునిసిపాలిటీలోని ప్రతి ఇంటికి బాకీ కార్డు చేరాలని అదేవిధంగా మునిసిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు ఒక్కటి కూడా అమలు కాలేదని ఒక్క ఆర్టీసీ బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని. ఓటుకు ఓటుకు మధ్య ఇచ్చే సంక్షేమ పథకాల సైతం పూర్తిగా మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పేందుకే ఈ మునిసిపల్ ఎన్నికలు వేదికని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగదారుస్తున్నాడని బూతు పురాణంతో మతిస్థిమించిన వ్యక్తి లాగా మాట్లాడుతున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే వైరా మున్సిపాలిటీని గెలిపించాలని వైరా మునిసిపాలిటీపై ఎర్ర గులాబీ జెండా ఎగరవేయాలని కోరారు. కెసిఆర్ హయాంలో తప్ప వైరా మున్సిపాలిటీ బాగుపడింది లేదని.ఇప్పుడు కూడా ప్రచారంలో ప్రతి వీధిలో మురికి గుంటలు శుభ్రం చేస్తున్నారని అన్నారు. మరలా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే ఈ ఇబ్బందులు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పార్లమెంటరీ నేత నామ నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి,. లకావత్ గిరిబాబు. బానోత్ మంజుల మదన్ లాల్. సీనియర్ నాయకులు కట్టా కృష్ణ అర్జునరావు. వనమా విశ్వేశ్వరరావు, మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్ ఆయా అవార్డు అభ్యర్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో 12 వార్డులో దూసుకుపోతున్న మాదినేని సునీత

*వైరా టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ బలపరిచిన మాదినేని సునీత 12 వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారలో ఆమెకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష ్యంగా ముందడుగు తో సేవ అనేది మాటల్లో కాదు ఆచరణ చూపించాలని నమ్మకంతో ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పనిచేస్తూ ఇప్పుడు ప్రజల ఆశీస్సులతో ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయలేని సంకల్పంతో 12 వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని మాదినేని సునీత తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సేవ చేయటానికి ఒక మార్గం లభిస్తుందని ఆశతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మీ పవిత్రమైన ఓట్లను కారు గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. సామాజిక కార్యకర్తగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలు అందించి సేవా విలువలను ప్రవేశపెట్టాలని లక్ష ్యంతో ఎన్నికల్లోపాల్గొంటున్నానని ఆమె తెలిపారు. నమ్మకంతో గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పని చేస్తున్నాని ఇప్పుడు 12వ వార్డులో ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల ద్వారా మరింత విస్తృ తంగా సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తునాని మాదినేని సునీత తెలి పారు.ప్రజల ఆశీస్సులు తప్పక లభిస్తాయని 12వ వార్డు ప్రజలు విశ్వసించి మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నాను సునీత తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైరా 12వ వార్డు ఇన్చార్జులు కొత్త వెంకటేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్రావు, గార్లపాటి సంతోష్, గుంటుపల్లి దివాకర్, గుప్తా బచ్చు మురళీకృష్ణ, కొల్లా రాం బాబు, మిట్టపల్లి కిరణ్ కుమార్, కట్టా నాగేశ్వరరావు, రంగా సత్యనారాయణ, రం గా వాసవి మాదినేని సత్యనారాయణ, మాడపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.






# పువ్వాడ అజయ్ జాగ్రత్తగా ఉండు

**అవాకులు చవాకులు పేలకు నీ సంగతి తేలుస్తాం త్వరలో.**

**దమ్ముంటే మీ పార్టీ వైరా మున్సిపాలిటీలో గెలువు చూద్దాం**

**పువ్వాళ దుర్గాప్రసాద్ ఘాటు విమర్శలు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*

వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో పత్రికా సమావేశంలో న జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, పువ్వాడ అజయ్ కుమార్ పై ఘాటు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ.ఈరోజు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎమ్మెల్సీ తాత మధు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తూ విమర్శలు చేస్తున్నారని ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ మీకు ఎవరికీ భయపడదు. నీకు కాంగ్రెస్ పార్టీ బిక్ష పెడితేనే కాంగ్రెసులో ఎమ్మెల్యేగా గెలిచావు. తర్వాత పార్టీ మారి నువ్వు బీఆర్ఎస్ లో మంత్రిగా ఉన్నావు. అది గుర్తుచేసుకోబిడ్డ ఈరోజు వైరా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక ఐదో డివిజన్లోని సిపిఐ అభ్యర్థిని దొడ్డి దారిలో పెట్టి రాజకీయం చేస్తున్నారని అవాకులు చవాకులు పేల్చిన మంత్రి అజయ్ జాగ్రత్తగా ఉండు మీరు 15వ వార్డులో మీకు అభ్యర్థి దొరక్క మీరు కాంగ్రెస్ పార్టీ కాండేట్ ని పిలిచి సిపిఐ కండవా కప్పి మీరు బరిలో ఉంచారు. మీ లెక్క మేము ఎక్కడ కూడా వెనక్కి తగ్గము సిపిఐ కాండిడేట్ కు బీఫామ్ ఇస్తే మేము మద్దతు ఇచ్చి సిపిఐ కాండిడేట్ ఇక్కడబలపరిచినాము మీరు దొంగ పొత్తులు పెట్టుకొని పదేళ్ల కాలంలో అభివృద్ధి చేయని మీరు ఈరోజు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు అడగటం సిగ్గుచేటుగా ఉందని నువ్వు మాకు అభ్యర్థులు లేరని దమ్ముంటే టిఆర్ఎస్పై విజయం సాధించండని మీరేసిన సవాల్ కు నేను సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే వైరా మున్సిపాలిటీలో మీరు గెలిచి చూడండి ఖబర్దార్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.మంత్రి అజయ్ గతంలో ఖమ్మం కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీ 60 డివిజన్లో బీఆర్ఎస్ ప్రభంజనం కొనసాగుతుందని ప్రగాల్బాలు పలికిన మీకు ఆనాడు నేను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్న టైం లో 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెట్టి పది సీట్లు గెలవడం జరిగింది. ఖబర్దార్ అజయ్ ఈరోజు ఇక్కడ వైరాలో నువ్వు చేయగలిగింది ఏమీ లేదు వైరాలోని భట్టి విక్రమార్క నాయకత్వంలో మేము 40 సంవత్సరాల నుంచి రాజకీయంగా ప్రజా సేవలో ఉన్నాము 2001 లోనే ఇప్పుడు మీరు బలపరిచిన అభ్యర్థులని చిత్తుచిత్తుగా ఓడించి ఆ రోజు నేను మీరు అధికారంలో ఉన్న రోజే నేను ఇక్కడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచాను. అది గుర్తుంచుకోండి ఈరోజు కూడా నేను చెప్తున్నా ఈరోజు మీరు వైరా మున్సిపాలిటీ గేటు కూడా తాకాలేరని సవాలు విసురుతున్నాను.. కాంగ్రెస్ పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు



సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ఈరోజు ప్రజలను ఓటు అడగడానికి మేము వెళ్తున్నాం. మీరు ఓటు అడగాలంటే మీకు నైతికత అర్హత లేదని నేను ఈరోజు చెప్తున్నా మీ పదేళ్ల పాలల్లో ని తట్టెడు మట్టి కూడా తీయలేదు మీరు దోచుకోవడానికి వచ్చారు గాని ప్రజలకు సేవ చేయడానికి రాలేదని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. మంత్రి పువ్వాడ అజయ్ మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఓటమి భయంతో నామినేషన్ ఉపసంహరణ చేసుకున్నారని భయపడ్డాడని కారు కూతలు కూస్తున్నారు. ఈరోజు నేను సామాన్య కార్యకర్తల కోసం ఉపసంహరణ చేసుకున్న తప్పితే ఓటమికి భయపడి దుర్గాప్రసాద్ రక్తంలోనే భయం లేదని నువ్వు మంత్రిగా ఉన్నప్పుడే నీపై నేను విజయం సాధించానని గత చరిత్రను గుర్తు చేసుకోమని ఘాటుగా సమాధానం చెప్తున్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య, పొదిలి హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, గొల్లపూడి సర్పంచి మేడూరి రామారావు, మిట్టపల్లి సతీశ్, షేక్ సైదా, గూగులోత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హె 82 యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:

టీజీ జెన్కో కేటీపీస్ కాంప్లెక్స్‌లో గురువారం హె 82 యూనియన్ 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.5 6 దశల చీఫ్ ఇంజనీర్,7వ దశ చీఫ్ ఇంజనీర్ సంయుక్తంగా క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన 7వ దశ చీఫ్ ఇంజనీర్‌కు ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, ఆర్టిసన్లు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని హె 82 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇంకా



కావాలంటే చిన్న హెడ్‌లైన్ లేదా ఇంకా విస్తృత వార్తగా కూడా మార్చి ఇస్తాను.

## ముగిసిన స్మాష్ డాష్ 2026 క్రికెట్ టోర్నమెంట్

**- విన్నర్ ఖాకి II(పోలీస్ బెటాలియన్) జట్టు**

**- రన్నర్ కప్ ఆర్సీసీ రుద్రంపూర్ జట్టు..**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :





కొత్తగూడెం మున్సిపల్ ప్రగతి మైదానంలో గత ఐదు రోజులుగా జరుగుతున్నటువంటి క్రికెట్ పోటీలు అధ్యంతం రసవత్రంగా సాగాయి. సుమారు 30 జట్లు పాల్గొనగా, గురువారం జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్లో ఆర్సిసి రుద్రంపూర్ జట్టు బి డి సి ఆర్ రైల్వేస్ లెవెన్ జట్టు పై విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది మరొక సెమీఫైనల్ లో ఖాకి 11 జట్టు షేఫాన్ 11 జట్టుపై విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్ లో ఖాకి 11 (పోలీస్ బెటాలియన్), ఆర్ సి సి రుద్రంపూర్ 11 జట్ల మధ్య ఫైనల్ పోరు జరగగా ఖాకీ 11 జట్టు విజేతగా నిలిచింది, ఆర్ సి సి రుద్రంపూర్ జట్టు రన్నర్ ఆఫ్ గా నిలిచింది.. టోర్నమెంట్ ని నిర్వహించిన వెంకట మహేష్, అభిషేక్, మోహన్, పునీత్, జాకీర్, విజయవంతంగా నిర్వహించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన షాబీర్ పా ష సిపిఐ జిల్లా కార్యదర్శి, సుధాకర్ ,సత్య బాక్సర్, రాజేశ్వరరావు, కట్టా లక్ష్మణ్, రామ్ లక్ష్మణ్ రెడ్డి, ఓజీ రమేష్, భాస్కర్, జేమ్స్, నరేష్ పాపన్న, సెబాస్టియన్, కొచ్చర్ల జోసెఫ్, తదితరులు...

## పోగొట్టుకున్న 35 గ్రాముల బంగారు ఆభరణాలను బాధితులకు అప్పగించిన బ్లూ కోల్ట్స్ పోలీస్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** వైద్యం కోసం నగరానికి వచ్చిన సూర్యాపేట జిల్లా, చివెళ్ల గ్రామానికి చెందిన గుగులోత్ లక్పతి తన వద్ద వున్న 35 గ్రాముల బంగారు ఆభరణాలను ఎక్కడో పోగొట్టుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన బాధితుడు డయల్ 100 కు కాల్ చేశారు. వెంటనే స్పందించిన ఖమ్మం 2 టౌన్ పోలీస్ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బంది డి. శ్రీను, టి. భీముడు బాధితుడు తిరిగిన హాస్పిటల్, మెడికల్ షాప్ ప్రాంతాలలో సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి మెడికల్ షాప్ లో మర్చిపోయిన బంగారు ఆభరణాలను



స్వాధీనం చేసుకొని ఖమ్మం టూ టన్ ఎస్ఐ రమేష్ సమక్షంలో బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బాలకృష్ణ బ్లూ కోల్ట్స్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు: అడిషనల్ డీసీపీ..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టిందని అడిషనల్ డీసీపీ (లా ఆర్డర్) ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని రూరల్ ఏసీపీ, ఆర్టీసీ, ఆలయ కమిటీ, ఆలయ ఈవో తో కలసి అడిషనల్ డీసీపీ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వాహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు



ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి ప్రాజెక్టు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రాంతీయ స్థాయికి ఎంపికైన "త్రివేణి" ప్రాజెక్టు.పర్యావరణ పరిరక్ష సుస్థిర అభివృద్ధికై విద్యార్థులు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన విప్రో ఎర్థియన్ 202526 ప్రాంతీయ స్థాయి గుర్తింపు కార్యక్రమం , నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో అత్యంత ఉత్సాహంగా జరిగింది. సిపిఆర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ విప్రో ఫౌండేషన్ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల, ఖమ్మం విద్యార్థులు "బయోడైవర్సిటీ" అనే అంశం పై చేసిన అద్భుతమైన కృషికి ఈ విజయం దక్కింది. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి,పాఠశాల ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ ఎ.వనిషారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను



అతిధులు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్, మధుసూదన్ రెడ్డి, ప్రతినిధి కే వెంకటరత్నం తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు..




## కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్

**- విలువిద్య కోచ్ ఇంటర్వ్యూలు పూర్తి**

పాల్వంచ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:




భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్ ఆదేశాల మేరకు,పాల్వంచ మండలం కిన్నెరసానిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో గురువారం విలువిద్య (ఆర్చరీ) కోచ్ (1 పోస్ట్) నియామకాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించారు. జాతీయస్థాయిలో విలువిద్యలో పోటీలలో పాల్గొన్న నలుగురు అభ్యర్థులు ఈ ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారు. అభ్యర్థుల మౌఖిక ఇంటర్వ్యూతో పాటు, విలువిద్యకు సంబంధించిన వివిధ ప్రత్యక్ష నైపుణ్య పరీక్షలను నిర్వహించారు.ఇంటర్వ్యూ ప్యానల్లో భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్,డిప్యూటీ డైరెక్టర్ అశోక్,గిరిజన సంక్షేమ శాఖ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు,ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ మెంబర్ పి.శంకరయ్య, హెచ్.ఎం.యన్.చంద్, పి.డి.బాల సుబ్రహ్మణ్యం,పద్దం రాంబాబు,పిఈటి అంజయ్య, మారప్ప, క్రీడా పాఠశాల కోచ్లు ప్రసాద్,సంజిత్ మండల్ మరియు ఇతరులు పాల్గొన్నారు.విలువిద్యను భారతీయ సంస్కృతి,చరిత్రలోని ఒక ముఖ్యమైన క్రీడా కళారూపంగా పేర్కొంటూ,ఆర్చరీ అసోసియేషన్ డెవలప్మెంట్ మెంబర్ పి.శంకరయ్య మాట్లాడారు.ఆయన, "రామాయణ,మహాభారత కాలం నుంచి ఈ క్రీడ గొప్ప స్థానాన్ని కలిగి ఉంది.ఇప్పుడు ఇది ఒలింపిక్ క్రీడగా గుర్తించబడుతోంది.గిరిజన ప్రాంతాల్లోని యువకులకు ఈ శిక్షణ అదనపు వృత్తి అవకాశాలను కూడా సృష్టిస్తుంది" అని వివరించారు.ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్,ఎంపిక ప్రక్రియ పూర్తిగా సౌజన్యంతో,అర్హత ఆధారంగా నిర్వహించబడిందని తెలిపారు.ఎంపిక ఫలితాలు త్వరలో ప్రాజెక్ట్ అధికారి ద్వారా వెల్లడించబడతాయని అన్నారు.ఈ నియామకం ద్వారా గిరిజన యువతలో క్రీడాభివృద్ధికి,విలువిద్య వంటి సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడానికి ఈ ప్రయత్నం భాగం అని తెలిపారు.



## సీపీఎం నుండి తమ్మినేని కోటేశ్వరరావు బహిష్కరణ

ఖమ్మం రూరల్ ,ప్రభాతవార్త:

పార్టీ నిర్ణయాలను, క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న తమ్మినేని కోటేశ్వరావును పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డిగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి సంబందం లేకుండా కోటేశ్వరరావు చేసిన చర్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయని, ఆయా సందర్భాలలో అంతర్గతంగా క్రమశిక్షాణ చర్యలు తీసుకున్నప్పటికి ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. ఆయన చేసిన పొరపాటులన సరిదిద్దటానికి అనేక ప్రయత్నాలు చేసిన మార్పు రాలేదని సుదర్శన్ రెడ్డి తెలిపారు. తాజాగా ఏదులా పురం మున్సిపల్ ఎన్నికలలో ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కుమ్మక్కై పార్టీ నిర్ణయానికి భిన్నంగా తన భార్యను పోటీ నుండి ఉపసంహరించి తమ్మినేని కృష్ణయ్య భార్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించడమే కాకుండా , తెల్దారు పల్లిలో మిగతా ఇద్దరు పార్టీ అభ్యర్థులను కూడా ఉపసంహరించే ప్రయత్నా చేశాడని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు..

# యూరియా ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:*

యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన నేలకొండపల్లి కి విచ్చేయుచున్న తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ ఆయన గురువారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగాని శంకరరావు మాట్లాడుతూ యూరియా కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తున్నాయని అన్నారు. దీని వలన రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారని అన్నారు. యూరియా కష్టాలను తొలిగిచేందుకు ప్రభుత్వం వెంటనే యాప్ ను తొలిగించి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని చేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం టీజేఎస్ పార్టీ కార్యచరణను రూపొందించినట్లు చెప్పారు.అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో తెలంగాణ జన సమితి పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందర్, తీగ రాములు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గార్లపాటి సత్యనారాయణ, కొంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# 8న జరిగే నెల నెలా ఉచిత వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:*

ఈ నెల 8వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 38వ నెల నెలా ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ కొంగర రాకేష్ (కీళ్లు ఎముకల ప్రత్యేక వైద్య నిపుణులు) ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఆర్థో జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణులు) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని వైద్య శిభిరానికి రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం జరుగుతుందని, ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు ఈ సెల్ నెంబర్స్ లలో 9490098225, 9030897480, 9949592544, 9110364581 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టెకోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బచ్చోడు గ్రామంలో గీత కార్మికులకు తీవ్ర అన్యాయం.

**రియల్ ఎస్టేట్ పేరుతో అక్రమంగా కల్లు తీసే మూడు తాటి చెట్లను తొలగింపు..**

**"వకీల్ సాబ్" అయ్యుండి చట్టాన్ని సైతం లెక్కచేయలే వ్యక్తి.**

**చర్యలు తీసుకోవాలని జై గౌడ సంఘ నాయకులు బాలకృష్ణ గౌడ్ డిమాండ్.**

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 05(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని గీత కార్మికుల జీవనాధారమైన మూడు(3) తాటి చెట్లను తొలగించాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గీత కార్మికులకు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. అధికారంలో ఉన్నామనే అహంకారమో లేక అతి ఉత్సాహమో తెలియదు కానీ సుమారు 30 సంవత్సరాలుగా గీత కార్మికులకు ఆసరాగా నిలిచిన మూడు తాటి చెట్లు జెసిబి సహాయంతో తొలగించి తీవ్ర అన్యాయం చేశాడని వాపోతున్నారు.తెలంగాణ రోడ్లు మరియు భవనాల (ళి!!తీ)పరిధిలో ఉన్న చెట్లను తొలగించడం పై గీత కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

!!!!!"వకీల్ సాబ్" అయ్యుండి చట్టాన్ని సైతం లెక్కచేయలే...!!!!!!!

తెలంగాణలో ఎక్సైజ్ పోలీసులు, జిల్లా కలెక్టర్లు తాటి, ఈత చెట్లను నరకకూడదని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. అవేమి చెవిన పెట్టని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అధికార బలంతో ప్రతిరోజు రెండు పూటలా కల్లు అయ్యే మూడు తాటి చెట్లను తొలగించి కార్మికుల పొట్ట కొట్టాడని గౌడ సంగం నాయకులు మండిపడుతున్నారు. అతనికి చట్టం గురించి తెలియదా అంటే? రాజకీయాలతో పాటు న్యాయ,అన్యాయాల గురించి కోర్టులో వాదించే వాకీల్ సాబ్ అని,కోర్టులో వృత్తిని కొనసాగిస్తూ, కుల వృత్తులకు తీవ్ర అన్యాయం చేశాడని తెలిపారు.చట్టం గురించి తెలిసి కూడా చట్టాన్ని గౌరవించని వకీల్ సాబ్ గా చరిత్రలో నిలిచిపోతాడని గౌడ సంఘ నాయకులు, గీత కార్మికులు హేళన చేస్తున్నారు.!

!!!!తాటి చెట్లును తొలగించిన వ్యక్తిలపై కఠిన చర్యలు తీసుకోవాలి.!!!!!!!!!!!!!!!..

జై గౌడ్ జిల్లా యూత్ అధ్యక్షులు: రంగాపురం బాలకృష్ణ గౌడ్.!!!!!!!



బచ్చోడు గ్రామంలో గీత కార్మికులు తాటి చెట్లపై ఆధారపడి కల్లు తీస్తూ జీవిస్తున్నారు.తాటి చెట్లు తొలగించడం వల్ల ఎంతోమంది గీత కార్మికులు జీవనోపాధి దెబ్బతింటోందని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.తాటి చెట్లు పిడుగుపాటును నివారించడంలో సహాయపడతాయని, వాటిని నరకడం పర్యావరణానికి హాని చేసినవారవుతారని స్పష్టం చేశారు.ప్రైవేట్ స్థలాల్లో అయినా అటవీశాఖ, ఎక్సైజ్ అనుమతి లేకుండా చెట్లు నరకకూడదని తెలిపారు. అనుమతి లేకుండా తాటి, ఈత చెట్లను నరికివేస్తే ఆబ్కారీ చట్టం (న్లి్ౖ త్లిౖ) 1968, సెక్షన్ 27 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ నేరం కింద నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి, 5 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని, రియల్ ఎస్టేట్ పనుల కోసం చెట్లు నరికితే గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసినట్లు పరిగణించి చట్టపరమైన చర్యలు తప్పవు గుర్తు చేశారు. తాటి చెట్ల నరికివేతను నిరోధించడానికి మరియు గీత కార్మికుల రక్షణకు అటవీ, ఎక్సైజ్ శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, తక్షణమే బచ్చోడు గ్రామంలో తాటి చెట్లను తొలగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.






# శిక్షణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి..

*కూసుమంచి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :*

మూడు రోజులపాటు తీసుకున్న శిక్షణ రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని శాస్త్రవేత్తలు సూచించారు. మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్,



వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు మత్స్యకారులు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్. సుజిత్ కుమార్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్, నాబార్డ్, ఖమ్మం జిల్లా మాట్లాడుతూ....మత్స్య రైతులు తప్పకుండా మత్స్య పరిశోధన స్థానం పాలేరు, మత్స్య శాస్త్రవేత్తలు బయోఫ్లాక్ టెక్నాలజీలో నేర్పిన మెలకువలను తప్పకుండా పాటించాలని కోరారు. అలాగే నాబార్డ్ వారు అందిస్తున్న పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మత్స్య రైతులు తరచుగా చేసే తమ తపోప్పులను సరిదిద్దుకుంటూ తమ జీవితాలలో ఈ మత్స్యరంగము సహాయముతో మరింత ముందుకు సాగాలని కోరారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారు మాట్లాడుతూ.....బయోఫ్లాక్ చేపల సాగు విధానంలో ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. సిగ నాగరాజు, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ.... బయోఫ్లాక్ సిస్టంలో సాధారణంగా వచ్చే వ్యాధులను గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. డాక్టర్ కే. అరుణ్ యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానంలో బయోఫ్లాక్ సిస్టం లో వాడే ఫ్లాక్ ను క్షేత్రస్థాయిలో స్వయంగా మత్స్యకారులు మత్స్య రైతులచే వారి స్వహస్తాలతో తయారు చేయించి దాని ప్రయోజనాల గురించి మత్స్య రైతులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో కుమారి శ్రీ బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్ సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) మొదలగువారు పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి...

**మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**

*కూసుమంచి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :*

వరి సాగు చేసే రైతులు అగ్గి తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి సూచించారు. కూసుమంచి మండలంలోని పూరియతండ గ్రామంలో గురువారం వరి పొలాలలో ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిలో అక్కడక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు గాను, ట్రైసైక్లోజోల్+ మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఎసిఫేట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పని సరి**

**వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు**

**జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఒ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయ భవనంలో పర్సనల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, పర్చేస్ విభాగాల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని ఏరియా జీఎం షాలేం రాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... ముందుగా వివిధ విభాగాల ఉద్యోగులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గూడెం ఏరియా గనులు, విభాగాలలో పనిచే స్తున్న ఉద్యోగుల కోసం అన్ని జీఎం కార్యాలయ విభాగాలు ఒకే చోట అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మరియు అన్ని రకాల సేవలు ఈ నూతన భవన సముదాయం నుండి జరుగుతాయని తెలిపారు అలాగే నూతన జీఎం కార్యాలయ భవనంలో ఇంకా ఏమైనా కావలసిన ఆధునికరణ పనులు ఉన్నట్లయితే వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సివిల్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ ఓ టు జిఎం జీవీ కోటి రెడ్డి, ఏజిఎం టీబన్న, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు ఏజిఎం(పర్సనల్) జీవీ మోహన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# దరిచేరని గృహలక్ష్మి..!



ప్రజా పాలన దరఖాస్తు రశీదు

జీపీ / వార్డ్ కోడ్: | దరఖాస్తు సంఖ్య: 3213
శ్రీ / శ్రీమతి | తండ్రి / భర్త పేరు: | గారి నుండి
మహాలక్ష్మి పథకం: ✓ | రైతు భరోసా పథకం: ✓ | ఇందిరమ్మ ఇండ్లు పథకం: ✓
గృహ జ్యోతి పథకం: — | చేయూత పథకం: — | కొరకు సమర్పించిన దరఖాస్తును స్వీకరించడమైనది.
గ్రామం / మున్సిపాలిటీ: | అధికారి సంతకం:
వార్డు నం.: | పేరు:
మండలం: | హోదా:
జిల్లా: | ముద్ర:

**మిగిలివున్న లబ్ధిదారులు దరఖాస్తులు చేబూని కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు**

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 05:** గృహలక్ష్మి పథకానికి వినియోగదారులు దరఖాస్తులు పట్టుకొని మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ప్రజా పాలన పథకంలో పెట్టిన దరఖాస్తులకు అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మి కింద 200 యూనిట్ల ఉచిత కరెంటును అందజేస్తుంది. అదే క్రమంలో రేషన్ కార్డు మరియు కరెంటు మీటరు లేని కుటుంబాలు కూడా గృహలక్ష్మి కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారు. తదనంతర కాలంలో ఇట్టి దరఖాస్తుదారులు రేషన్ కార్డులు, విద్యుత్ మీటర్లు పొందటంతో వీరు గృహలక్ష్మి కొరకు ఎదురుచూస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో గతంలో గృహలక్ష్మి ద్వారా లబ్ధి పొందని కుటుంబాలు, నూతనంగా రేషన్ కార్డు కరెంటు మీటరు పొందిన కుటుంబాలు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం ఆ వెసులుబాటు కల్పించిందని ప్రకటించటంతో. నూతనంగా గృహలక్ష్మి కొరకు ఎదురుచూసే లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయానికి క్యూలు కడుతున్నారు. కానీ అధికారులు ఇంకా సైట్ ఓపెన్ కాలేదు అని, సైట్ ఓపెన్ అయిన తర్వాత తెలియజేస్తామని అంటుండటంతో దరఖాస్తు పట్టుకుని వెళ్లిన ప్రజలు నిరాశగా వెనుతిరుగుతున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునే సమయానికి తమకు కరెంటు మీటర్ లేదని కొంతమంది రేషన్ కార్డు లేదని కొంతమంది ఈరోజు దరఖాస్తు చేసుకుందామంటే సైట్ ఓపెన్ కావట్లేదు అంటున్నారని, తమకు కూడా గృహలక్ష్మి స్కీంను అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని అధికారులు ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు కనీసం 5 గంటలు పని చేయాలి

**రోజుకు రూ.307 కూలి పడేలా పని చేయాలి**

**ఏపీడీ విజయభాస్కర్‌రెడ్డి**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు 307 రూపాయలు వచ్చే విధంగా మార్కింగ్ పెట్టుకుని పనులు చేయాలని ఏపీడీ (అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్) విజయభాస్కర రెడ్డి సూచించారు. జగన్నాధపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడటం జరిగింది. ఉదయం 8 గంటల లోపు పని ప్రదేశానికి వచ్చి కనీసం ఐదు గంటలు పనిచేయాలని సూచించారు. అనంతరం జగన్నాధపురం, తోగ్గూడెం గ్రామపంచాయతీ నర్సరీ లను పరిశీలించి గ్రామపంచాయతీకి అవసరమైన మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు రవి, కృష్ణవేణి క్షేత్ర సహాయకులు శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకం రైతులకు లాభదాయకం.

### వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు.

### రైతుల ఆదాయానికి ఊతం.సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయం.

### తిమ్మారావుపేట వ్యవసాయ విస్తరణ అధికారి.బాలకృష్ణ

*ఏన్కూరు,ఫిబ్రవరి 05, ప్రభాత వార్త :*

నానో యూరియాను వాడడం ద్వారా రైతుల ఖర్చులను తగ్గించి..పంట దిగు బడులను పెంచడమే కాకుండా..పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడు తుంది.నానో యూరియా ప్రత్యేకతలు మరియు ప్రయోజనాలు..

**అధిక సామర్థం..!**

500 మిల్లి లీటర్ల నానో యూరియా బాటిల్ 45 కిలోల సాంప్రదాయ యూరి యా బస్తాకు సమానం.ఇది మొక్కలకు నత్రజని మరింత సమర్థవంతంగా అందిస్తుంది.తద్వారా యూరియా వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

**దిగుబడి పెరుగుదల..!**

నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడులు 8 శాతం వరకు పెరిగే అ వకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.ఇది మొక్కల కిరణ జన్య సం యోగ క్రియను మెరుగుపరుస్తుంది.మరియు వేరు వ్యవస్థను బలోపేతం చే స్తుంది.

**ఖర్చు ఆదా..!**

సాంప్రదాయ యూరియా బస్తా ధరతో పోలిస్తే నానో యూరియా బాటిల్ త క్కువ ధరకే లభిస్తుంది.ఇది రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది.రవాణా మ రియు నిల్వ ఖర్చులు కూడా తగ్గిస్తాయి.పర్యావరణ హితం..! నానో యూరియా నేల..గాలి..మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది.యూరి యా



లీచింగ్ (నేలలోకి ఇంకి పోవడం)మరియు వాయువులుగా మారడం వల న కలిగే నష్టాలను నివారించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గిస్తుం ది.

**సులభమైన వినియోగం..!**

నానో యూరియాను నీటిలో కలిపి ఆకులు పై పిచికారి చేయవచ్చు.ఇది రైతు లుకు సులభంగా ఉపయోగపడగలదు.మరియు శ్రమను తగ్గిస్తుంది..మొక్క లు అవసరమైన నత్ర జనని నేరుగా ఆకుల ద్వారా గ్రహించుకుంటాయి.

**వినియోగం విధానం..!**

నానో యూరియాను పంట పూత దశకు ముందు లేదా విత్తిన 20 రోజుల త ర్వాత రెండుసార్లు పిచికారి చేయాలని సూచించబడింది.20..25లీటర్ల ట్యాం క్ కు 3..4 క్యాప్స్( 75..100)నానో యూరియాను కలిపి పిచికారి చేయాలి. నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన



కల్పించడాని కి కృషి చేస్తుంది.నానో యూరియా రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉం డటమే కాకుండా..స్థిరమైన మరియు పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల ను ప్రోత్స హిస్తున్నది.రైతులు ఈ వినూత్న నానో యూరియాను సద్వినియో గం చేసుకోని అధిక దిగుబడులు సాధించాలి అని తిమ్మారావుపేట వ్యవసా య విస్తరణ అధికారి బాలకృష్ణ తెలిపారు.

# నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

### నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు

*కారేపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో



కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి.ప్రారంభమైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 202223 సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. వాటిలోబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు. అయితే గుట్ట కింద గుంపు గాదపాడు మోట్లగూడెం కార్యాలయాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉండగా చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు రూఫ్ లేయిడ్ పూర్తయ్యాయి. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూఫ్ లెవెల్ పూర్తయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ అన్న నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అద్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై సింగరేణి మండలం లో బుధవారం ఐటీడీఏ పీవో పర్యటించగా అసంపూర్తి కార్యాలయాల విషయమై ప్రస్తావించగా స్థానిక సంస్థలకు సంబంధించి రెండు సంవత్సరాలుగా పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు విడుదల కావడంలో జాప్యమైందన్నారు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయని మార్చి నెల ఆఖరి వరకు నిధులు విడుదల అవుతాయని తెలిపారు.కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది.



# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలి.

### పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్ రెండోవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు స మావేశం.

### ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి మంచి విజయాలు సాధించాలి.

### మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి.ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనది.

### తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..

### జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు.

*ఏన్కూరు, ఫిబ్రవరి 05, ప్రభాత వార్త :*

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని మండల వి ద్యా శాఖ అధికారి నాగి రెడ్డి ఆకాంక్షి ంచారు.మండల కేంద్రమైన ఏనుకూరు లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు హంగామా వేడుకగా నిర్వహించారు.పాఠశాలలో తొమ్మిదోవ తరగ తి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు..జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండో సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న చదువుల త ల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు వేసి..జ్యోతి ప్రజ్వలన చేసి ఘ నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఏ నుకూరు గురుకుల పాఠశాల ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలని ఆ యన కోరారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుం డా మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు.విద్యార్థులు స్వీయ క్ర మశిక్షణను అలవర్చుకోవాలని..తమ భవిష్యత్తు తమ నడవడికపై ఆధారప డి ఉందని..మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా సరైన ప్రణా ళికతో తమ లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని ఆయన అభిలాషించారు.పదవ త రగతి..ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఏలాంటి భయము..బెరుకు లేకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి మంచి విజయాన్ని సాధించాలని ఆయన ఆకాం క్షి ంచారు.గురుకులాలలో నేర్చుకున్న మంచి విలువలు..నైతికత జీవితాంతం విద్యార్థులకు దారి చూపుతాయని ఆయన అన్నారు.ఇష్టంతో కష్టపడి చదివి వృత్తి విద్య నైపుణ్య కోర్సుల్లో కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనది.గురుకుల పాఠశాల..జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు.ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని..ఏ స్థాయిలో ఉ న్న ఆ దశను ఎవరు మర్చిపోలేరని గురుకుల పాఠశాల..జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు అన్నారు.పాఠశాలలో చదువుతున్న ప్రతివిద్యార్థి మం చి ఫలితాలు సాధించి గురుకుల సంస్థకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకు రా వాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గురుకుల పాఠశాల విద్యార్థులు గ తంలో సాధించిన విజయాలను గుర్తుచేస్తూ..ఈ సంవత్సరం కూడా విద్యార్థు లు అదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను విద్యార్థులు చక్కగా పాటించాలని..ల క్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని ఆయన అన్నారు.గదిలో బోధించిన వి షయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని..మరియు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాయని ఆయన అన్నారు. పదవ త రగతి..ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులను సాధించే విద్యార్థి..జీవి తంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసు కోవాలని ఆయన సూచించారు.తల్లిదండ్రులు నిర్దేశించినటువంటి ఆశయా లను సరియైన క్రమంలో పయనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చే యాలని ఆయన సూచించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమ ములో తహసిల్దార్ శేషగిరిరావు,ఏటీపీ ఒరుసు శ్రీనివాసరావు,ఉపాధ్యాయు లు ఎం లక్ష్మి మ్రి,పి సునీల్ కుమార్,విశ్వేశ్వరరావు,విజయ కుమారి,చైతన్య,జ మున రాణి,రజిని,శారా స్వప్న,రవి కుమార్,శివకుమార్,సతీషు,నరసింహారా వు,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ మోహన్,సన్నీ,వీర చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె...

### పంచాయతీ ఎంప్లాయిస్, కార్మికులు పిలుపు

*కొణిజర్ల ఫిబ్రవరి 05 ప్రభాత వార్త :*

కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేసి ఎంజినరేగా చట్టాన్ని అమలు చేయాలని, కార్మికుల హక్కులు కాపాడాలనే తదితర డిమాండ్లతో ఈ నెల 12న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు పిల్లలవునిచ్చిన నేపథ్యంలో,జిల్లా పంచాయతీ ఎంప్లాయిస్,కార్మికులు కూడా తమ మద్దతు ప్రకటించినందున, గురువారం కొణిజర్ల మండల పంచాయతీ కార్మికుల సంఘం సీఐటీయూ అధ్యక్షుడు నల్లమోతు నరేష్, ఇతర కార్మికులతో కలిసి స్థానిక మండల అభివృద్ధి అధికారిణి జి వర్ష కి సమ్మె నోటీసు సమర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో 23 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తెచ్చి కార్మికుల హక్కులు కాలరాసిందని, వెంటనే లేబర్ కోడ్ చట్టాన్ని రద్దుచేసి, యధాతరంగా ఎంజినరేగా చట్టాన్ని అమలు పరచాలని కార్మిక హక్కులు కాపాడాలని, డిమాండ్ చేసి, ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో పంచాయతీ ఎంప్లాయిస్,కార్మికులు, ఇతర కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు నల్లమోతు నరేష్, కంపసాటి సత్యనారాయణ, మంచికంటి రామకృష్ణ, భూక్యా నారాయణ, వెంకన్న, తదితరులు ఉన్నారు

